www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్ 20

బుధవారం ○ 16-8-2017







పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరణ చేస్తున్న మంత్రి ఈటల

- గ్రామీణుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం
- స్వచ్ఛభారత్ మిషన్‌లో ప్రథమంగా నిలవడం జిల్లాకే గర్వకారణం
- 'హరితహారం' విజయవంతం చేయాలి
- ఎస్సారెస్పీ 'పునరుజ్జీవం'తో ఉత్తర తెలంగాణ సస్యశ్యామలం
- డిసెంబర్‌లోగా ఇంటింటికి నల్లా నీరు
- ప్రైవేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య
- కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి
- స్వాతంత్ర్య దినోత్సవంలో రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం..



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి ఈటల







జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుదామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు.. మంగళవారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రాజెక్టుల రీడిజైనింగ్ చేపట్టారన్నారు... ఇందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీకి నీటిని తరలించేందుకు వెయ్యి కోట్లతో పునరుజ్జీవ పథకాన్ని చేపట్టారని తెలిపారు. మిషన్ భగీరథ పథకాన్ని డిసెంబర్‌లోగా పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లాల ద్వారా నీరు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. జిల్లాలో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం 218 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్‌ను సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.. మానేరు రివర్ ఫ్రంట్‌తో నగరం పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆయన తెలిపారు..

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

6లో, దృశ్యాలు 11లో



రూ. 31.38 కోట్ల ఆస్తుల పంపిణీ

9లో



ఎట్‌హోం వేడుకకు కూతురితో వచ్చిన కలెక్టర్

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో

'ఎట్‌హోం'...

9లో



ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

9లో

షటిల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

- జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న జిల్లా క్రీడాకారులు
- రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు కృషి
- జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి ఉపేందర్‌రావు



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొంటూ ప్రతిభ చాటుతు న్నారని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి.ఉపేందర్‌రావు అన్నారు. జిల్లాలో ఈ క్రీడకు మంచి గుర్తింపు ఉందని ఈ సంవత్సరం జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు కృషి చేస్తున్నామని,ఇటీవల జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ఆంధ్రజ్యోతికి ఉపేందర్‌రావు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

జ: జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. అసోసియేషన్ నేతృత్వంలో పలు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా క్రీడాకారులు రాణిస్తున్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారిని ముస్ముందు జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. జిల్లా నుంచి ఇటీవల ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపికయ్యారు.

ప్ర: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయి?

జ: జాతీయ క్రీడల్లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. యువ క్రీడాకారులు వారి ప్రతిభతో అభివృద్ధిలోకి వస్తున్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బ్యాంకులు, రైల్వేస్, సర్వీసెస్, పోలీసు సంస్థలు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి.

ప్ర: క్రీడాభివృద్ధికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

జ: జిల్లా కేంద్రంలో రెండే రెండు ఇండోర్ కోర్టులున్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఉన్న అవకాశా లను సద్వినియోగం చేసుకునేలా క్రీడాకారులకు శిక్షణను ఇస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తులతో పాటు ప్రయాణ భత్యాలను అందిస్తున్నాం. ప్రతి సంవత్సరం వేసవిలో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం.

ప్ర: మీ భవిష్యత్తు కార్యక్రమాలేమిటి?

జ: జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులు అనేక మంది ఉన్నారు. వారిలోని ప్రతిభను గుర్తించేందుకు గ్రామ స్థాయిలో శిక్షణ శిబిరాలతో పాటు పోటీలను నిర్వహించాం. జిల్లాలో ఒక ప్రత్యేక ఇండోర్ స్టేడియాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణను అందించేందుకు కోచ్‌ను క్రీడా శాఖ తరపున నియమించేందుకు కృషి చేస్తున్నాం.

ప్ర: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

జ: నేను గత 30 సంవత్సరాలుగా షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా అనేక రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా షటిల్ బ్యాడ్మింటటెన్ అసోసియేషన్ కార్యదర్శిగా గత 30 సంవత్సరాలుగా ఉంటూ జిల్లాలో ఈ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుక వచ్చాను.

ఛాంపియన్స్‌గా నిలుస్తాం..

ఖేల్

- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న జిల్లా ఖో-ఖో క్రీడాకారిణిలు ● 17 నుంచి రాష్ట్ర ఖో-ఖో పోటీలు
- ముమ్మర సాధనలో జిల్లా బాలికల జట్టు ● ఈ నెల 7 నుంచి సాగుతున్న శిక్షణ శిబిరం



జిల్లా సీనియర్ బాలికల ఖోఖో జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని అనునిత్యం అన్వయించుకుంటూ ముందుకు పోతే ఏ రంగంలోనైనా విజయాలు వరిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టు ఆత్మవిశ్వాసాన్నే ఆలంబనగా చేసుకొని విజయం కోసం కఠోర సాధనలో పాల్గొంటోంది. జిల్లాలో మరే క్రీడకులేని ఆదరణ ఖో-ఖో క్రీడకు ఉండడంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎల్‌ఎండీ కేంద్రీయ విద్యాలయ మైదానంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రంగారెడ్డిలోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలు జరుగునున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన బాలికలతో కూడిన జట్టుకు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పర్యాయాలు ఈ శిబిరాలను నిర్వహిస్తుండడంతో జిల్లా జట్టు పటిష్టంగా తయారవుతోంది. ఈ శిబిరాన్ని జిల్లా ఖో-ఖో సంఘ అడహక్ కమిటీ సభ్యుడు వై మహేందర్‌రావు పర్యవేక్షిస్తుండగా బాలికల జట్టుకు ఆర్ తిరుపతిరెడ్డి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. శిబిరంలో పాల్గొంటున్న వివిధ ప్రాంతాల క్రీడాకారిణిలను ఆంధ్రజ్యోతి పలకరించగా వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే...



ఖోఖో క్రీడలో శిక్షణ పొందుతున్న బాలికలు

సత్తా చాటుతాం :బి లిఖిత, వేంపేట



గతంలో నాలుగు సార్లు జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను చాటాం. రాష్ట్ర ఛాంపియన్స్‌గా నిలుస్తాం. శిక్షణ శిబిరం బాగుంది. అనేక మెళకువల్లో శిక్షణ తీసుకుంటున్నాం. ప్రతిరోజు మూడుసార్లు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నాం.

శిక్షణ ఉపయోగకరంగా ఉంది : జి నవ్య,



జిల్లా జట్టుకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులందరికీ ఆటలతోపాటు చదువు కూడా ముఖ్యమే. శిక్షణ బాగుంది. అన్ని మెళకువల్లో శిక్షణ పొందుతున్నాం. జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారిణిలకు ప్రత్యేక పారితోషికాలను అందించాలి.

ఖో-ఖో అంటే నాకు ప్రాణం: ఎస్ అపర్ణ, నగునూరు



గ్రామీణ క్రీడ ఖో-ఖో అంటే నాకు ప్రాణం. గతంలో రాష్టస్థాయి, జాతీయస్థాయి పలు ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభ చాటుతూ చదువులోను రాణిస్తున్నాను. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ పోటీల్లో విజేతలుగా నిలుస్తాం. జిల్లా పేరును నిలబెడతాం.

క్రీడాకారిణులు ప్రతిభ చాటుతున్నారు..

● ఆర్ తిరుపతిరెడ్డి, బాలికల జట్టు కోచ్



రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో జిల్లా జట్టు సత్తా చాటుతుంది. శిక్షణ శిబిరంలో ముమ్మర సాధన చేశారు. తప్పక ఫలితం దక్కుతుంది. అఫెన్సింగ్, డిఫెన్సింగ్‌లలో జట్టు పటిష్టంగా ఉంది. ఖో-ఖోలో గ్రామీణ క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చాటుతున్నారు. మన జట్టు ఛాంపియన్స్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా జట్టు సమతుల్యంగా ఉంది

● ఎం ఇందు, మెట్‌పల్లి



ఈ శిక్షణ శిబిరం బాగుంది. జిల్లా జట్టు ఛేజింగ్, రన్నింగ్ రెంటిలో సమతుల్యంగా ఉంది. జట్టులో జాతీయస్థాయి క్రీడాకారిణిలుండటం మనకు శుభ పరిణామం. ఈ రాష్ట్ర పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తాం. గతంలో రెండు రాష్ట్ర, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాకు ప్రత్యేక ఖోఖో కోచ్‌ను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు

● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి

● జిల్లా పెటా సభ్యుడు డీ రమేశ్

కరీంనగర్ స్పోర్ట్స్: ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లోనే వ్యాయామ విద్యను అందిస్తున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులను కూడా ఉన్నత పాఠశాలలకే మంజూరు చేస్తున్నారు. దీంతో చిన్నతనంలో వ్యాయామ విద్య, ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు, చిన్న తనంలో విద్యార్థులను శరీరకంగా, మానసికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాఠశాల స్థాయిలో ఆటలకు అవసరమైన నిధులను ప్రభుత్వం అందించాలి. అప్పుడే విద్యార్థులు, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగలుగుతారు. క్రీ డా మైదానాలు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడాక్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లోని ఇతర ఉపాధ్యాయులకు ఇస్తున్నట్లుగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు సంవత్సరానికి రెండు పర్యాయాలు ఓరియెంటేషన్ శిక్షణను అందించాలి.



ఉద్యోగి వాయిస్

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

కరీంనగర్ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీసు కవాతు మైదానంలో జరిగిన వేడుకల్లో పలువురు స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి ఈటెల రాజేందర్ సన్మానించారు. పూలవమాలలువేసి శాలువాలు కప్పి పేర్లు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. 26మంది సమరయోధులను మంత్రి సన్మానించగా కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, వొడితెల సతీశ్‌కుమార్, రసమయి బాలకిషన్, బొడిగె శోభ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మేయర్ రవీందర్‌సింగ్, జేసీ బద్రి శ్రీనివాస్, సీపీ కమలాసన్‌రెడ్డి, కమిషనర్ శశాంక, భారత స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల జాతీయ అధ్యక్షుడు బోయినపల్లి హన్మంతరావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

అందుకున్న 'శ్రీభాష్యం'



శ్రీ భాష్యం విజయసారథికి పాదాభివందనం చేస్తున్న సీఎం కేసీఆర్

కరీంనగర్ కల్చరల్: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం హైదరాబాద్ గోల్కొండ కోటలో జరిగిన వేడుకల్లో జిల్లాకు చెందిన సుప్రసిద్ధ సంస్కృత పండితుడు శ్రీభాష్యం విజయసారధి సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట సాహిత్య పురస్కారం అందుకున్నారు. అంతకు ముందు సీఎం విజయసారధికి పాదాభివందనం చేసి ఆశీస్సులందుకున్నారు. పురస్కారం కింద లక్షా వెయ్యి నూట పదహార్ల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సాహితీవేత్తలు, కవులు, రచయితలు, ఆధ్యాత్మికవేత్తలు, విజయసారధి శిష్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



విజయ సారధికి పురస్కారం అందజేస్తున్న సీఎం

పారిశుధ్య కార్మికుడికి అరుదైన గౌరవం

తిమ్మాపూర్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికుడికి దేశంలోనే ప్రప్రథమంగా అరుదైన గౌరవం దక్కింది. మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో గ్రామ సిబ్బంది(సపాయి) మొలుగూరి కొమురయ్యతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారభింపజేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు ఆ గ్రామ సర్పంచ్, గ్రామస్థులు. మొగిలిపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంలో 13లక్షలు, గ్రామ పంచాయతీ నిధులు 10లక్షలు కలిపి 23 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మించారు. మొగిలిపాలెం గ్రామ సర్పంచ్ ఎల్కపెల్లి సంపత్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ సిబ్బంది కొమురయ్య నూతన గ్రామ పంచాయతీని ప్రారంభించారు. ఎక్కడా లేనివిధంగా గ్రామ సిబ్బంది కొమురయ్య గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించడం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అరుదైన గౌరవం ఇవ్వడం జరిగిందని మొగిలిపాలెం సర్పంచ్ ఎల్కపెల్లి సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోరపల్లి రమణారెడ్డి, వార్డు సభ్యులు రాగుల బాలయ్య, పాడె కేశయ్య, స్వరూప, కె అయిలయ్య, సయ్యద్ ఫారుఖ్, నాంపల్లి లక్ష్మి, సముద్రాల లక్ష్మి, చెన్నబోయిన లింగయ్య, ఎల్కపెల్లి రేణుక, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న పారిశుధ్య కార్మికుడు కొమురయ్య, పక్కన సర్పంచ్

గోల్కొండ కోటలో కోలాటం



కోలాట బృందం సభ్యులు

కరీంనగర్ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ గోల్కొండ కోటలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన కోలాటం కళాకారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. భాషా సాంస్కృతికశాఖ నిర్వహణలో తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు జి కృపాదానం కో-ఆర్డినేటర్‌గా ఎండీ ఇస్మాయిల్ శిక్షణలో కళాకారులు ప్రదర్శన ఇచ్చి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణసైతం తాళం వేస్తూ నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

కరీంనగర్ కల్చరల్: స్థానిక బైపాస్ రోడ్, రామచంద్రాపూర్ కాలనీ వద్ద శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అఖండ దీపారాధన, కలశ గణపతి పూజ, పుణ్యాహవాచనం, సకల దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్ఠ జరిగింది. సాయంత్రం విగ్రహాలకు అధివాసాలు, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగమ సమాజం బాధ్యులు సురేష్, భద్రయ్య, వీరన్న, శంకర్, మాణిక్యప్రభు, భూమయ్య, రాజు, పడిశెట్టి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో పతాకావిష్కరణ



జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి నాగరాజు

కరీంనగర్ లీగల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ఐదవ అదనపు సెషన్స్ న్యాయమూర్తి నాగరాజు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు కృష్ణమూర్తి, సబ్ జడ్జిలు కుష్బూ, మైత్రేయి, మెజిస్ట్రేట్‌లు మాధవి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బార్ అసోసియేషన్, అధ్యక్ష, కార్యదర్శులు బాస సత్యనారాయణరావు, రఘునందన్‌రావు, బార్ ప్రతినిధులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రెస్ మెటీరియల్ పంపిణీ

సుభాష్‌నగర్: మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినం సందర్భంగా ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో మానేరు లయన్స్ సభ్యుడు హైదరాబాద్ సింధ్ క్లాత్ స్టోర్ యజమాని రాజ్‌కుమార్ మోత్వాని సహకారంతో 30 మంది విద్యార్థినులకు డ్రెస్ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుల్లారావు, భాస్కర్, ఉపాధ్యాయులు మానేరు ప్రెసిడెంట్ రామకిషన్‌రావు, సెక్రెటరీ బొద్దుల సత్యయ్య, జోన్ చైర్మన్ గాలిపెల్లి వెంకట్, కో ఆర్డినేటర్ పి రమేశ్‌బాబు, క్లబ్ సభ్యులు ఆకుతోట సహదేవ్, చింత సురేష్, పాల్గొన్నారు.

అనభేరి జయంతి వేడుకలు



అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తుల ఉమ

సుభాష్‌నగర్: జిల్లా ఎల్లాపి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అనభేరి ప్రభాకర్‌రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని వెంకటేశ్వర గుడి వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిని నర్సింగరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు నలువాజి భూపతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ చక్రధర్‌రావు, కరీంనగర్ యూనిట్ అధ్యక్షుడు గణేశ్‌బాబు, కార్యదర్శి సురేందర్‌రావు, నగర అధ్యక్షుడు లక్కాకుల మోహన్‌రావు, కార్యదర్శి ఆది జలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెల్పుల వెంకటేశ్వర్‌రావు, బాలసంకుల సత్యనారాయణరావు, మాదాసు మోహన్‌రావు, పెరిక రామారావు, ఆకుల బాపురావు, జిల్లా ప్రధాన సలహాదారుడు పెంచాల రాంనర్సింగరావు, శ్రీనివాస్, జాజుల భాస్కర్, మోహన్, వలిజ భూంరావు, జాదం ఆంజనేయులు, రవి, రవీందర్, సంజీవ్, సత్యనారాయణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన త్యాగధనుడు అనభేరి'

గణేశ్‌నగర్: జమిందారి కుటుంబంలో జన్మించి పీడిత తాడిత ప్రజల కోసం జీవితాన్ని అర్పించిన త్యాగధనుడు అనభేరి ప్రభాకర్‌రావు జయంతిని పురస్కరించుకుని జడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డిలు మంగళవారం అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి దశ నాయకుడిగా తుపాకి పట్టి పేద ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, బి తిరుపతినాయక్, శ్రీనాథ్‌గౌడ్, ఎండీ ఫహద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



అంబేద్కర్ సంఘంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాసాల రమేశ్

కరీంనగర్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినం సందర్భంగా వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, గ్రామ పంచాయతీలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాసాల రమేశ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రాజు, ఈవోపీఆర్‌డీ దేవకీదేవి, ఏఈ జగదీష్‌బాబు, మల్లేశం, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ఏపీవో శోభారాణి తదితరులు పాల్గొన్నారు. నగునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కన్నమల్ల సుమలతకోటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బద్రయ్య, నెకొపాష, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌పీఆర్ పాఠశాలలో శ్యాంసుందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘంలో జెండా ఆవిష్కరించగా ఓదెలు యాదవ్, వెంకటస్వామి పాల్గొన్నారు. బొమ్మకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పురుమల్ల లలిత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు. చేగుర్తిలో సర్పంచ్ భాగ్యలక్ష్మి జెండాను ఆవిష్కరించగా వార్డు సభ్యులు సంపత్, రాజయ్య, ఎంపీటీసీ సరోజన తదితరులు పాల్గొన్నారు. దుర్శేడ్ గ్రామంలో సర్పంచ్ తోట లక్ష్మి, గోపాల్‌పూర్‌లో సర్పంచ్ మల్లయ్య జెండాను ఎగురవేశారు. ఇరుకుల్ల గ్రామంలో సర్పంచ్ మారుతీరావు జెండాను ఆవిష్కరించారు. మొగ్దుంపూర్ గ్రామంలో సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మీశ్రీనివాస్ జెండాను ఆవిష్కరించగా ఉపసర్పంచ్ మల్లారెడ్డి, గ్రామస్థులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీనగర్ గ్రామంలో సర్పంచ్ మోదుంపెల్లి స్వామి జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు. చామనపెల్లి గ్రామంలో గంట శంకరయ్య, తీగలగుట్టపల్లిలో మల్లయ్య, వల్లంపహడ్‌లో మునిరాజులు జెండాను ఎగురవేశారు. చెర్లబుత్కూర్ గ్రామంలో సర్పంచ్ లక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, అజయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఆరెపల్లి గ్రామంలో సర్పంచ్ బేతి సుధాకర్ రెడ్డి పంచాయతీ ఆవరణలో జెండాను ఆవిష్కరించగా ఎంపీటీసీ తుల బాలయ్య గ్రామంలో ప్రధాన చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు.

తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం



తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు శివారెడ్డి

కరీంనగర్ రూరల్: మండలంలోని తీగలగుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్‌గౌడ్, నాయకులు బండ గోపాల్‌రెడ్డి, నర్సయ్య, కలర్ సత్తన్న, మారుతి, నయీమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఉరాడి శివారెడ్డి దుర్శేడ్ గ్రామం ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, పునేందర్ తదితరులు పాల్గొన్నారు. బొమ్మకల్ గ్రామంలోని మున్నూరు కాపు సంఘంలో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ వెంకన్న, నలువాల రవీందర్, గాదె మాధవి, చల్ల హరిశంకర్, కళ్ళెడపు ఆగయ్య, పాల్గొన్నారు. కొత్తపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో అధ్యక్షుడు స్వామి జెండాను ఎగుర వేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, రాజేందర్, మహేశ్, మహేందర్, పాల్గొన్నారు. చింతకుంటలోని ఎల్లాపి సంఘ భవనంలో అధ్యక్షుడు బాలసంకుల వెంకటేశ్వర్‌రావు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చక్రధర్‌రావు, సురేందర్ పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించాలి

మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బొమ్మ వెంకన్న

టవర్‌సర్కిల్: వినాయక చవితి వేడుకల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడవద్దని, మట్టితో తయారుచేసిన గణపతులను పూజించాలని మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న అన్నారు. మంగళవారం నగరంలోని కాపువాడలోని మున్నూర్‌కాపు కార్యాలయంలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టిగణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించాలని హమ్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రతి ఏటా మట్టిగణపతులను పూజించాలని ర్యాలీలు, వాల్‌పోస్టర్లతో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితికి ఒక్క రోజు ముందు మట్టి గణపతులను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆకుల ప్రకాశ్, నేతికుంట యాదయ్య, సాదవేని శ్రీనివాస్, బొమ్మరాతి రాంచంద్రం, వొంటేల రత్నాకర్, అనరాసు కుమార్, కె యాదిరెడ్డి, పి మల్లయ్య, కె సంపత్ రెడ్డి, ఏ సుదర్శన్, వొంటేల క్రిష్ణ, కె వెంకటేశం, ఏ యాదయ్య, డిష్ మధు, బి సాయిక్రిష్ణ, డి మధు, సంస్థ సభ్యులు జశ్వంత్‌సింగ్, శ్రీనాథ్‌రెడ్డి, అనిల్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో జెండా వందనం



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న సీపీ

కరీంనగర్ క్రైం: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ కేంద్రంలోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీసు పరిపాలన కార్యాలయం(డీపీవో)లో స్పెషల్ బ్రాంచి ఏసీపీ ప్రభాకర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్ఐలు శ్రీశైలం, జానీమియా, మల్లేశం, తిరుపతి, లాల్‌బాబు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీపీటీసీలో...

సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం(సీపీటీసీ)లో సీఎల్ఐ రంగయ్య గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నాగేశ్వర్‌రావు, సరిలాల్, రవి, ఆర్ఎస్ఐ మురళి, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పీటీసీలో...

కరీంనగర్‌లోని పోలీసు శిక్షణ కళాశాల(పీటీసీ)లో ఇంచార్జి ప్రిన్సిపాల్ రాంరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు భీంరావు, లక్ష్మీనారాయణ, సీఎల్ఐలు కమలాకర్, చంద్రయ్య, రమణబాబు, విజ్ఞాన్‌రావు, నవీన్‌కుమార్, ఆర్ఐలు నర్సయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్‌లో మద్యం పట్టివేత

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని భాగ్యనగర్‌లో ఒక ఇంటిలో ఎక్సైజ్ పోలీసులు భారీగా మద్యం పట్టుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మద్యం అమ్మకాలు నిషేధించగా కొందరు మద్యం బాటిళ్లను ఇంటిలో నిల్వ చేసి అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ సీఐ తాతాజీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా మద్యం పట్టుబడింది. అమ్మకందారులు తప్పించుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
4★
హుజూరాబాద్
బుధవారం 16 ఆగస్టు 2017
హుజూరాబాద్ । జమ్మికుంట । ఇల్లందకుంట । వీణవంక । సైదాపూర్

జాతీయ గీతాన్ని ప్రారంభించిన సీఐ


గాంధీ చౌరస్తాలో జాతీయ గీతాన్ని ప్రారంభిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

జమ్మికుంట: పట్టణంలో నిత్యం ప్రజలంతా జాతీయ గీతాన్ని ఆలపించే కార్యక్రమాన్ని పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తా నుంచి ప్రారంభించారు. జాతీయ గీతానికి ముందు రెండు నిమిషాలు మైకుల్లో ప్రజలకు సూచనలు జారీ చేశారు. ఆ తర్వాత 7.59 గంటలకు జనగణమన గీతాన్ని ప్రారంభించారు. ఆ సమయంలో ఉన్న చోటే ప్రజలు నిలబడి జాతీ య గీతాన్ని ఆలపించారు.

'క్లబ్ సేవలు అందరికీ అందుబాటులోకి తెస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీకాంతారావు

హుజూరాబాద్: క్లబ్ సేవలు అందరికి అందుబాటులోకి తెస్తామని క్లబ్ చైర్మన్ , రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం క్లబ్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ ప్రజల ఉపయోగం కోసం క్లబ్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, జడ్పీటీసీ మొలుగూరి సరోజన, తుమ్మల శ్రీరాంరెడ్డి, విజయ్‌కుమార్, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ తాళ్లపల్లి రజిత-శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి పీవీ శ్రీనివాస్‌రావు, చందా గాంధీ పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

హుజూరాబాద్ టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ విధులను సక్రమంగా నిర్వర్తించి నైపుణ్యాన్ని ప్రదర్శించిన రెవెన్యూ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, జడ్పీటీసీ మొలుగూరి సరోజన, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, ఆర్డీవో బోయపాటి చెన్నయ్యలు మంగళవారం ఉద్యోగులకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో హుజూరాబాద్ నాయబ్ తహసీల్దార్ సి సందీప్, గిర్దావర్ రంజిత్‌రెడ్డి, సైదాపూర్ వీఆర్వో మాచమల్ల శ్రీనివాస్, శంకరపట్నం వీఆర్వోలు ఎం శ్రీనివాస్, ఆర్ స్రవంతి, ఇల్లందకుంట వీఆర్వో కె కుమారస్వామి, జమ్మికుంట వీఆర్వో పి యాదగిరి, వీణవంక వీఆర్వో కె మనోహర్, హుజూరాబాద్ తహసీల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ భాస్కర్, జమ్మికుంట కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఖాజీం, సైదాపూర్ తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏ బీస రవీందర్, హుజూరాబాద్ తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏలు డి.లీలా, వి సరిత, ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏ డి.మధుకర్, జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏ నరేష్, వీణవంక తహసీల్దార్ కార్యాలయ వీఆర్ఏ డి. రవీందర్, ఆర్డీవో కార్యాలయ సబార్డినేటర్లు బొందయ్య, వీరయ్య, ఇల్లందకుంట తహసీల్దార్ సబార్డినేట్ జి రమేష్, హుజూరాబాద్ తహసీల్దార్ సబార్డినేట్ రమ ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయలక్ష్మిజార్జ్ ప్రతిభ పురస్కారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డులు ప్రదానం చేశారు. జమ్మికుంట్ ఎక్సైజ్ ఎస్ఐ జాన్‌రాబర్ట్‌ను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

ఘనంగా ఉట్ల పండుగ

హుజూరాబాద్ టౌన్: కృష్ణాష్టమిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీనగర్‌లో నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి హాజరై ప్రసంగించారు.

మువ్వన్నెల రెపరెపలు

గ్రామగ్రామాన ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం


హుజూరాబాద్‌లో జాతీయ జెండాతో విద్యార్థులు


సైదాపూర్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ శ్రీధర్


జమ్మికుంటలో వంద మీటర్ల జాతీయ పతాకం ప్రదర్శన

హుజూరాబాద్: 71వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం డివిజన్‌లో ఘనంగా జరిగింది. కోర్టులో జడ్జి ప్రదీప్‌నాయక్, సబ్ జైళ్లో జైలర్ ఉపేందర్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో వెంకట్‌రెడ్డి , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వొడితెల సరోజనాదేవి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మూల రవీందర్‌రెడ్డి, హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్లో వీవీ రమణామూర్తి, ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో సీఐ దుర్గాభవానీ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ ఠాకూర్ ఈశ్వర్‌సింగ్, సింగిల్ విండోలో పీఏసీసీఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి, ఏడీఏ కార్యాలయంలో దామోదర్‌రెడ్డి, ట్రాన్స్‌కో టౌన్ ఆఫీసులో ఏఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్‌లో డీఈ ఇత్యాజోద్దీన్, ఆర్‌అండ్‌బీ డీఈ కృష్ణారెడ్డి, ఏఎస్‌డబ్ల్యూవోలో వినోద్‌కుమార్, ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ రమణారావు, ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు కె మల్లారెడ్డి, ఎంఈవో కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డి, ఫారెస్ట్ కార్యాలయంలో ముంతాజ్ అలీ, ఫైర్ స్టేషన్‌లో అనంతరావు, ప్రభుత్వ కళాశాలలో నిర్మల, సీడీపీవో కార్యాలయంలో శారద, డీసీటీవో కార్యాలయంలో సదాశివరెడ్డి, టీఎన్జీవో భవనంలో మాణిక్యం, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యునియన్ గౌరవ అధ్యక్షుడు ముక్కెర రాజు, ఉస్మాన్‌సేట్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ముజాహిద్ హుస్సేన్, టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులు జెండాలను ఎగరవేశారు. అలాగే పట్టణంలోని హైస్కూల్, జడ్పీహెచ్ఎస్, బాలికల ఉన్నత పాఠశాల, టెట్రాహైడ్రన్, మాతృశ్రీ ఈ-టెక్నో, వివేకావర్ధిని ఈ-టెక్నో, వివేకావర్ధిని, గ్రీన్‌సెడ్జ్, విజ్ఞాన్ నెక్ట్‌జెన్, గాయత్రి, మాంటిస్సోరీ, కృష్ణవేణి, కేరళ, న్యూశాతవాహన, ఆదర్శ,సరస్వతీ శిశు మందిర్, నవభారతి పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ఎంపీ మండల యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు సంగెం అయిలయ్య, ఇతర అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు.

హుజూరాబాద్ రూరల్: మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో గ్రామ పంచాయితీ కార్యాలయాల ఎదుట సర్పంచ్‌లు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు. హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, తుమ్మనపల్లి, జూపాక సహకార సంఘంపై సింగిల్ విండో అధ్యక్షుడు ఏనుగు సత్యనారాయణరెడ్డి, చిన్నక్క విజయలలితలు జెండాను ఆవిష్కరించారు. మండలంలోని సింగాపూర్‌లో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందూకురి శంకర్, స్కంద పాఠశాలలో జెండాను ఆవిష్కరించారు.

జమ్మికుంట: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బావుసింగ్, పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి, నగరపంచాయతీ కార్యాలయంలో చైర్మన్ పోడేటి రామస్వామి, కమిషనర్ పిల్లి శివయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పింగిలి రమేష్, గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు ఎంకే లక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో గోవర్దన్‌రెడ్డి, కాకతీయ విద్యా సంస్థల్లో చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు, విద్యోదయ పాఠశాలలో కరస్పాండెంట్ ఏబూషి రామస్వామి, సేయింట్ జోసఫ్ స్కూల్‌లో కరస్పాండెంట్ వై సునిల్, కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కేఎస్ బిన్ని, న్యూ మిలినీయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మునిపట్ల తిరుపతిరెడ్డి, వాక్స్‌పాప్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్, ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మల్లాడి మల్లారెడ్డి, కళాశాలల్లో జెండాను ఎగరవేశారు. న్యూ మిలీనియం పాఠశాల విద్యార్థులు 100మీటర్ల జాతీయ పతకంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.


వీణవంకలో జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జమ్మికుంట రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సి రమేష్, కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాతకాల రవికుమార్, కోరపల్లి లో సర్పంచ్ కందికట్ల మధుసూదన్, విలాసాగర్‌లో సర్పంచ్ రజిత-బాపురావు, ధర్మారంలో పైడిపల్లి సుభద్ర-ఆంజనేయులు జాతీయ జెండాను ఎగర వేశారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ కస్తూరోజు రమేష్, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ పెద్ది స్వరూప-కుమార్, పోలీస్‌స్టేషన్‌లో జమ్మికుంట రూరల్ సీఐ నారాయణ, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈవో సులోచన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్‌రావు, వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట ఏవో గుర్రం రజిత, కేజీబీవీ పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రమాదేవి, ఇల్లందకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవరెడ్డి, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్యలు జాతీయ జెండాను ఎగరవేశారు.

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముత్యాల ప్రియారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నూతి శ్రీధర్, సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ సత్యనారాయణాంజనేయులు, సైదాపూర్ గ్రామ పంచాయతీలో ఇన్‌చార్జి సర్పంచ్ పోలోజు నర్సింహచారి(రాజు), కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ కార్యాలయాల్లో ఆయా పార్టీల మండలాధ్యక్షులు పల్లేని రవీందర్‌రావు, కందుల శ్రీనివాస్‌రెడ్డి, పొడిశెట్టి వెంకట్రాజంలు, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జడ్పీటీసీ బిల్ల వెంకట్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం వద్ద ఆ సంఘం అధ్యక్షుడు చంద శ్రీనివాస్, వివిధ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో, వివిధ సంఘాలలో ఆధ్వర్యంలో జెండాను ఎగర వేశారు. కేరళ ఇంగ్లీస్ మీడియం హైస్కూల్ విద్యార్థులు వేసిన భారతమాత వస్త్రధారణ పలువురిని ఆకర్షించింది.

వీణవంక: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంపత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కర్ర జయ, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ దామోదర్‌రెడ్డి, ప్రాథమిక జిల్లా సహకార బ్యాంకు కార్యాలయం వద్ద పీఏసీసీ చైర్మన్ మాడ సాధవరెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్లా కొండాల్‌రెడ్డి, గ్రంథాలయంలో, ఆటో యూనియన్ నాయకులు బస్టాండ్ కూడలి వద్ద జెండాను ఎగరవేశారు. జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, ఎంపీపీ కర్ర జయ, బీజేపీ మండలాధ్యక్షుడు బత్తిని నరేష్, తాండ్ర శంకర్, సర్పంచ్ జున్నుతుల జనార్దన్‌రెడ్డి, లాల్‌మహ్మద్, గంగాడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జమ్మికుంటలో జాతీయ గీతం ఆలపిస్తున్న కేరళ పాఠశాల విద్యార్థులు


జమ్మికుంట నగరపంచాయతీలో జెండా వందనం చేస్తున్న చైర్మన్


వీణవంకలో జాతీయ జెండా ఎగరవేస్తున్న మాడ సాధవరెడ్డి

డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌సీసీ కెడెట్స్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు హరితహారం కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి శంకర్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఫ్రీడం ప్లాంటేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ బాధ్యులు డాక్టర్ బి రజనిదేవి, డాక్టర్ ఈ భద్రయ్య, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నగరంలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

కరీంనగర్ టౌన్: నగరంలో స్వాతంత్ర్య దినం సందర్భంగా వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలువురు యువకులు నగరంలో జాతీయ పతాకాలను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినదించారు.

మంత్రి క్యాంపు కార్యాలయంలో..

మంత్రి ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ రవీందర్‌సింగ్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించగా డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, కార్పొరేటర్లు వై.సునీల్‌రావు, టీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో..

ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయం 'మీసేవ'లో..

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. నాయకులు చల్ల హరిశంకర్, వొంటెల సత్యనారాయణరెడ్డి, ఆరిఫ్, దాడి సుధాకర్ పటేల్, తిరుపతి నాయక్, మాజిద్, గంట కళ్యాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయంలో..

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కోడూరి సత్యనారాయణగౌడ్, కర్ర రాజశేఖర్, మల్లికార్జున రాజేందర్, ముస్తాక్ అహ్మద్, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాసారపు శివయ్య, వొంటెల రత్నాకర్, గుగ్గిళ్ళ జయశ్రీ, దిండిగాల మధు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో..

భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు న్యాలకొండ నారాయణరావు, కొరివి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, గుజ్జ సతీష్, కొట్టె మురళికృష్ణ, కార్యదర్శులు గంట సుశీల, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, కార్పొరేటర్ రాపర్తి విజయ, రాష్ట్ర అధికార ప్రతినిధి పి సుజాతరెడ్డి, రాపర్తి ప్రసాద్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బషీరొద్దీన్, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ మైనార్టీ మోర్చా కార్యాలయంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరొద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఇంకేశాఫ్ అహ్మద్, జమాల్, అతిఫ్ పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో..

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కళ్యాడపు ఆగయ్య, యువత జిల్లా అధ్యక్షుడు గాజె రమేశ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరటాల శివరామకృష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న కొత్త శ్రీనివాస్‌రెడ్డి



ఎంపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తుల ఉమ

సీపీఐ జిల్లా కార్యాలయంలో..

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా సమితి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, పైడిపల్లి రాజు, బొనగిరి మహేందర్, న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కిన్నెర మల్లమ్మ, ముల్కల మల్లేష్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివసేన ఆధ్వర్యంలో..

శివసేన పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కిసాన్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణుప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగరంలో భారీ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు సత్యనారాయణ, విద్యార్థిసేన జిల్లా అధ్యక్షులు రావుల సాయికిరణ్, యువసేన జిల్లా అధ్యక్షులు కంది విజయేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అందె చందు, సంబోజు సంతోష్, గోవింద్, క్రాంతికుమార్, లోకిని మల్లేశ్, అన్‌కార్‌సాయి, బి శ్రీనివాస్, డి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ యూత్ బైక్ ర్యాలీ..

హిందూ యూత్ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ప్రవీణ్ రావు, బీజేపీ నగర అధ్యక్షుడు బేతి మహేందర్ రెడ్డి వివేకానంద డిగ్రీ కళాశాల వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధీరజ్, దినేష్, శ్రీకాంత్, హృదయ్, బన్ని, బబ్లూ, వంశీ, మహిత్, తేజ, శశాంక, సాయి, రాహుల్, సన్ని, సంజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాయక వెల్మ సంఘం ఆధ్వర్యంలో..

పద్మనాయక వెల్మ సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు కాసుగంటి లక్ష్మన్‌కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనుబంధ సంస్థ బాలికల వసతి గృహ వృద్ధాశ్రమం ఇరుకుల్లలో పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ప్రవీణ్‌రావు, సంయుక్త కార్యదర్శి మేచినేని దేవేందర్‌రావు, కోశాధికారి బుద్దినేని గోపాల్‌రావు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీలో..

శాతవాహన యూనివర్సిటీ పరిపాలనా భవనంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ప్రొఫెసర్ టి భరత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో..

నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆర్ఎం కే చంద్రశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. వాసుదేవ హాస్పిటల్, అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ జిల్లా గవర్నర్ కొల అన్నారెడ్డి, ఉపగవర్నర్ ఈద కుమారస్వామి, రీజియన్ చైర్మన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌లు జెండా ఎగుర వేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వృద్దుల, దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. శివానంద ప్రసూతి, పిల్లల ఆసుపత్రిలో డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ బంజారా యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ దూదేకుల నూర్ భాషా కుల సంఘం డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్ మోహియద్దీన్ జాతీయ జెండాను ఎగురవేశారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అధ్యక్షుడు తొడుపునూని ఆనందం ఆవిష్కరించారు. తెలంగాణ లక్ష్మినరసింహ అప్పి ఆటో ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగ్గుల మల్లేశం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగరంలోని అహ్మద్‌పురాలో ఆగఖాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్ ఎగురవేశారు. బైపాస్‌రోడ్‌లో ఫోర్ వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను డిప్యూటీ మేయర్ ఎగురవేశారు. శాతవాహన ఆర్ట్స్ అకాడమీ కార్యాలయంలో అధ్యక్షుడు సంపత్ కుమారాచార్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యునైటెడ్ ముస్లిం బీసీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సంఘం సలహాదారులు మహ్మద్ అజీముద్దీన్ పతాకావిష్కరించారు. నాయిబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా మాజీ మేయర్ డి శంకర్ పాల్గొన్నారు. తార్‌షాఖాన్ సిల్వర్ ఫిలిగ్రీ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సంఘ భవనంలో అధ్యక్షుడు కాట్నపల్లి రాజయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ చౌక్‌లో టీఆర్ఎస్ నాయకుడు జీఎస్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ పాలీష్, మార్బుల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను న్యాయ సలహాదారు సయ్యద్ మోహియొద్దీన్ పతాకావిష్కరించారు. రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ ఆధ్వర్యంలో కిసాన్‌నగర్‌లో జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఆరెల్ల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. కరీంనగర్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షాలోమ్ చర్చిలో కార్పొరేటర్ లంక రవీందర్ జెండా ఆవిష్కరించారు. వారాల కుల యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దుబాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుబాల రాజేశం, పసుల రాములు, వెంకటేశం, చంద్రమౌళి, పసుల రాజు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సంఘం అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆవిష్కరించారు.

నగరంలో పలుచోట్ల వివిధ సంఘాలు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఆకుల ప్రకాష్, మాజీ ఫ్లోర్ లీడర్ గందె మాధవి మహేశ్‌లు ఎగురవేశారు. ఒకటవ డివిజన్‌లో గంట కళ్యాణి శ్రీనివాస్, రెండులో చిగురు వెంకటమ్మ, మూడో డివిజన్‌లోని వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్, నాల్గవ డివిజన్‌లో కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్, ఐదో డివిజన్‌లో కంసాల శ్రీనివాస్, ఆరవ డివిజన్‌లో ఎండి ఆరీఫ్ అహ్మద్, ఏడవ డివిజన్‌లో అబ్బాస్ షమి, 8వ డివిజన్‌లో లింగంపల్లి శ్రీనివాస్, 9వ డివిజన్‌లో గొట్టెముక్కుల ఉమారాణిరమణ, 11వ డివిజన్‌లో మెండి శ్రీలతచంద్రశేఖర్, 12లో పిట్టల శ్రీనివాస్, 13లో సరిళ్ళ రాజకుమారి ప్రసాద్, 14లో లంక రవీందర్, 15లో వాల జీవిత రమణారావులు జాతీయ జెండాలను ఎగురవేశారు. 16వ డివిజన్‌లో కమల్‌జిత్ కౌర్ సోహన్‌సింగ్, 17లో మాచర్ల రజితప్రసాద్, 18లో డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్, 19, 20లో కార్పొరేటర్లు నేతికుంట కళావతి యాదయ్య, సాదవేణి సుజాత శ్రీనివాస్, 21లో ఆకుల ప్రకాశ్, కోఆప్షన్ సభ్యురాలు ముంతాజ్ బేగం, 22లో గూడూరి మురళి, 23లో తాటి ప్రభావతి మనోహర్, 24లో కట్ల విద్య సతీశ్, 25లో ఎల్ రూప్‌సింగ్, 26లో కోడూరి రవీందర్‌గౌడ్, 28లో నలువాల రవీందర్, 29లో జక్కని ఉమాపతి, 30లో చొప్పరి జయశ్రీ వేణు, 31లో వై అపర్ణ, 32లో ఏవీ రమణ, 33లో వై సునిల్‌రావు, 35లో చాడగొండ కవితాబుచ్చిరెడ్డి, 36లో పెద్దపల్లి రవీందర్, 37లో పెంట సత్యనారాయణ, 40లో దేశ శిల్పావేదం, 41లో చల్లా స్వరూపరాణి హరిశంకర్, 42లో బోనాల శ్రీకాంత్, 43లో కర్రె లింగయ్య, 44లో అజిత్ రావు, 45లో గందె మాధవిమహేశ్, 46లో రాపర్తి విజయ, 47లో బండారి వేణు, 48లో బండి సంజయ్‌కుమార్, 49లో బత్తుల భాగ్యలక్ష్మి, 50వ డివిజన్‌లో ఒంటెల సుమసత్యనారాయణరెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వైశ్యభవన్‌లో అర్బన్ జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజవాడ ఆంజనేయులు జాతీయజెండాను ఆవిష్కరించీరు. మంకమ్మతోట-రాంనగర్ ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షుడు పాత శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యానగర్‌లోని శ్రీవాసవీమాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. భాగ్యనగర్ కూడలిలో వంగర రవీందర్ జాతీయజెండాను ఆవిష్కరించారు. జిల్లా కిరాణ వర్తక సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరీంనగర్ సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను సబ్బని శ్రీనివాస్ ఆవిష్కరించగా, ప్రధాన కార్యదర్శి పాక పావనకృష్ణ, గౌరవ సలహాదారుడు కోల అన్నారెడ్డి, నల్ల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజ్ఞాభారతి జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, జె సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కురుమ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు మీస బీరయ్య జాతీయ జెండాను ఎగురవేయగా కార్పొరేటర్ కర్రె లింగయ్య, జూలపల్లి రఘునందన్, కొంరయ్య పాల్గొన్నారు. గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కార్యాలయాన్ని 17వ డివిజన్ కార్పొరేటర్ ప్రారంభించి జాతీయ జెండాను క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు తాటికొండ భాస్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీమనోహర్, డాక్టర్ సూర్యనారాయణ, తొడుపునూరి రాంనారాయణ, ఇ లక్ష్మణ్‌రావు, వి ఆనందం, రాజిరెడ్డి, కొత్త ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో..

జాన్సన్ గ్లోబల్ స్కూల్‌లో కరస్పాండెంట్ ముదుగంటి శారదారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. భగత్‌నగర్‌లోని చాలెంజర్ స్కూల్‌లో చైర్మన్ సరోజా మల్లయ్య జెండా ఆవిష్కరించారు. వాణినికేతన్ పాఠశాలలో చైర్మన్ సిహెచ్ అయోధ్యరామారావు పతాకాన్ని ఎగుర వేశారు. మంకమ్మతోట పారమిత, ఐరిష్ వరల్డ్ విద్యా సంస్థల విభాగాల్లో చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, ఐఐటీ డైరెక్టర్ రశ్మిత జాతీయ పతకాన్ని ఎగుర వేశారు.

నందిని కాన్వెంట్ పాఠశా లలో చైర్మన్ యాదగిరి శేఖర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అరోరా డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ ఎంవీ శేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భగవతి, అర్విన్‌ట్రీ పాఠశాలల్లో చైర్మన్ బి రమణారావు, కరస్పాండెంట్ బి విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. ఆర్‌బీవీఆర్ఆర్ కళాశాలలో డాక్టర్ వి భూంరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా కరస్పాండెంట్ పెండ్యాల కేశవరెడ్డి, దామెర మహేంద్రరెడ్డి, తుమ్మల రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

మానకొండూర్	91005 73922
తిమ్మాపూర్	88863 61515
శంకరపట్నం	98665 69102
గన్నేరువరం	94413 92974
చిగురుమామిడి	94402 84269

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామాలలో స్వాత్రంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మెహన్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని కోరారు. భారతీయులు ఐక్యమత్యంగా ఉండి దేశ ఔన్యత్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జీవి రామకృష్ణారావు, యాళ్ళ వెంకట్‌రెడ్డి, తాల్లపల్లి శేఖర్‌గౌడ్, మండల బక్కారెడ్డి, పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మానకొండూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రసమయి



తిమ్మాపూర్ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

తిమ్మాపూర్‌లో

తిమ్మాపూర్: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని తిమ్మాపూర్ మండలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, వైస్ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి, తిమ్మాపూర్ సర్పంచ్ మాతంగి స్వరూప, మండల పరిషత్ సూపరింటెండెంట్ రాధ, అగ్రి కల్చర్ ఏవో మమత, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మణ్, నాయకులు ఏకానందం, పొన్నాల సంపత్, బాలయ్య, కార్యాలయాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో

శంకరపట్నం: శంకరపట్నంతో పాటు అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. తహసీల్దార్ రాజేశ్వరి, డాక్టర్ మోహినోద్దిన్ బియాపానీ, శ్రీనివాస్, ఎస్ఐ ఎల్ శ్రీను, సంపత్‌రెడ్డి, సింగిల్ విండో కార్యాలయాలపై చైర్మన్లు, పాఠశాల భవనాలపై ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయలపై సర్పంచ్‌లు, కేశవపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంపై ఉపసర్పంచ్ కుమారస్వామి, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ, టీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, పార్టీ ముఖ్య నాయకులతో పాటు ప్రముఖ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తనుకు ప్రభాకర్, అర్యవైశ్య సంఘం మండల శాఖ అధ్యక్షుడు తనుకు ఓంకారంలు జాతీయ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

చిగురుమామిడిలో

చిగురుమామిడి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో సర్పంచ్ జైపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మకుటంరాజయ్య, తాడ సుగుణ, మామిడి అంజయ్య, పెద్దపల్లి సరోజన, చెప్యాల వేణు, అందెస్వప్న, కొత్త వీరవ్వ, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ ఆకవరం భవాణి, ఎంపీడీఓ ఖాజామోహిద్దిన్, ఎఈలు, అన్ని శాఖల అధికారులు, వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌లున్నారు.

గన్నేరువరంలో

గన్నేరువరం: మండలంతో పాటు ఊరూర 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తహసిల్దార్ కార్యాలయంలో జె జయంత్, చావడి వద్ద వైస్ ఎంపీపీ కాంతాల లావణ్య, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ జువ్వాడి మన్‌మోహన్‌రావు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఐకెపీ సెంటర్లు, మహిళా అధ్యక్షురాలు, అంబేద్కర్ సంఘాల్లో ఆయా అధ్యక్షులు, యువజన సంఘాల్లో అధ్యక్షులు, ఆదర్శ సంఘాలు, శివాజీ యూత్ సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సంఘాలు కాంతాల నర్సింహరెడ్డి, జాలి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ జడ్పీ పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల్లో హెచ్ఎంలు, కరస్పాండెంట్లు జెండావిష్కరించారు.



చిగురుమామిడిలో జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

13 ఓవర్ లోడ్ లారీల పట్టివేత

తిమ్మాపూర్: రవాణ శాఖ అధికారులు ఓవర్ లోడ్ వాహనాలపై దాడులు కొనసాగుతోన్నాయి. సోమవారం అర్ధ రాత్రి నుంచి మంగళవారం ఉదయం దాకా మూడు బృందాలు కలిసి 13 ఓవర్ లోడ్ లారీలను పట్టుకున్నారు. అధికారులు నాలుగు ఉక్కు లారీలు, 1 డస్టు, 2 ఇటుక, 6 ఇసుక లారీలను పట్టుకున్నారు. ఎంవిఐ శ్రీనివాస్, ఈశ్వర్‌సింగ్, ఎఎంవిఐ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారని ఉప రవాణ శాఖ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు.

చలో శంషాబాద్‌ను విజయవంతం చేయండి

గన్నేరువరం: కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాడానికి ఉపాధ్యాయ వర్గాలు వేలాదిగా తరలివచ్చి చలో శంషాబాద్ విజయవంతం చేయాలని సీపీఎస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లపల్లిలో చలో శంషాబాద్ గోడ పత్రికను ఆవిష్కరించారు. 20న శంషాబాద్ సభకు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు యాద రవి, నాయకులు సతీష్, శ్రీనివాస్, ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూపంపిణీ



భూపట్టాలు పొందిన లబ్ధిదారులతో మంత్రి

గన్నేరువరం: గన్నేరువరం మండలంలోని చొక్కారావుపల్లి, మాదాపూర్, పారువెల్ల గ్రామాలకు చెందిన 14 మంది దళిత కుటుంబాలకు 3 ఎకరాల చొప్పున మంగళవారం మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల భూమి పట్టాలను అందజేశారు. జిల్లా కేంద్రంలో పెరేడ్ గ్రౌండ్స్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, వైస్ ఎంపీపీ కాంతాల లావణ్య, లింగాల మల్లారెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, బూర్ల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, అలువాల కోటి, విక్రంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే చిగురుమమిడి మండలంలోని నవాబుపేటలో పదిమంది లబ్దిదారులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దళితులకు మూడెకరాల పంపిణీ పత్రాలను మంత్రి ఈటెల రాజేందర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఆర్టీఓ రాజాగౌడ్ చేతుల మీదుగా పత్రాలు అందించినట్లు తహసీల్దార్ గడ్డం సుధాకర్ తెలిపారు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గన్నేరువరం: మండలంలోని స్పార్కిలిన్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులను మహత్మాగాంధీ, భరతమాత, తిలక్, నెహ్రూల వేషధారణతో పిల్లలను తీర్చిదిద్దారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్వాతంత్ర్య వేడుకల్లో గోపికలలతో శ్రీకృష్ణుడిలా వేషధారణతో విద్యార్థుల ఆటాపాటలతో అలరించారు.

మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

గన్నేరువరం: మండల కేంద్రంలో మంగళవారం కృష్ణాష్టమి పురస్కరించుకుని మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఉట్ల పండుగను నిర్వహించారు. యువకులు, పిల్లలు అంత కలిసి శ్రీకృష్ణునికి పూజలు చేశారు. ప్రతి ఏటా శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని యువకులు, పిల్లలు కలిసి ఉట్ల పండుగను జరుపుకుంటున్నామని బలరాం, వెంకటేశ్, రామకృష్ణ, తిరుపతి, మహేశ్, మహేందర్, నరేష్ తదితరులు తెలిపారు.

శివాలయంలో గణపతియాగం

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలోని శివాలయం ఎదుట మంగళవారం వేధ మంత్రోచ్ఛరణాల మధ్య భక్తులు గణపతియాగం నిర్వహించారు. గురువారం విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరుగనుండడంతో ఈ పూజలు పెద్ద ఎత్తున చేశారు. మూడు గంటల పాటు వేద మంత్రోచ్ఛరణలతో ఈ పూజలు జరిపారు.

సర్వాయి పాపన్న జయంతి విజయవంతం చేయాలి

చిగురుమామిడి: 18న సైదాపూర్ మండల సర్వాయిపేట గ్రామ శివారులో ఉన్న సర్వాయి పాపన్న గుట్ట వద్ద జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి చిన్న రాజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ కులస్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.

విద్యుదాఘాతంతో గెదె మృతి

తిమ్మాపూర్: నల్లగొండ పరిధిలోని మక్తపల్లిలో దొనపాటి నారాయణరెడ్డి గెదె విద్యుదాఘాతంతో మృతి చెందింది. అధికారుల నిర్లక్ష్యంతోనే గెదె మృతి చెందిందని బాధితుడు తెలిపాడు.

శివాజి యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గన్నేరువరం: శివాజి యూత్ ఆధ్వర్యంలో జెండాతో బైక్‌ర్యాలీలుభారత్ మాతాకీ జై అనుకుంటూ బైక్ ర్యాలీలు నిర్వహించారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు



విద్యార్థులకు డిక్షనరిలు పంపిణీ చేస్తున్న సభ్యులు

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి, పచ్చునూర్, కొండపల్కల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఉత్తమ విద్యార్థులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు నగదు ప్రోత్సహకాలు అందజేశారు. గంగిపల్లి ప్రాథమిక పాఠశాలకు ముల్కల సత్యనారాయణ మైక్‌సెట్, పంజాల శ్రీనివాస్ నోట్‌బుక్‌లు, నాగిశెట్టి సంపత్ 35 ప్లేట్స్, కోడూరి మురళీ 35 మంది విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. పచ్చునూర్‌లో పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు రెండు వేలు, ద్వితీయ శ్రేణి విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మల్లగల్ల నగేష్, గ్రామ సర్పంచ్ గోపు నర్సింహరెడ్డి, ఎంపిటిసిలు నగదు పంపిణీ చేశారు. కొండపల్కలలో ముగ్గురు అనాథ పిల్లలతో పాటు పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వెయ్యి రూపాయలు, డిక్షనరీలు మానకొండూర్ సింగిల్ డైరెక్టర్ కడారి ప్రభాకర్ పంపిణీ చేశారు.

'కొత్తపల్లి ఇసుక క్వారీలో కేటీఆర్‌కు వాటా'

తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి ఇసుక క్వారీలో మంత్రి కల్వకుంట తారకరామారావు, మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్‌కు వాటాలున్నాయని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని పర్లపల్లి గ్రామంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం ఇచ్చిన నిధులను వేరే కార్యక్రమాలలకు ఉపయోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కునుమల్ల గణపతి, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గుర్రాల వెంకట్‌రెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు బషిరుద్దీన్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి జితేందర్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, నాయకులు కరివేద రాజిరెడ్డి, భగవాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్, సంపత్‌రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం...

● గ్రామీణుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం ● స్వచ్ఛభారత్ మిషన్‌లో ప్రథమంగా నిలవడం జిల్లాకే గర్వకారణం ● స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి ఈటల రాజేందర్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటం వల్ల దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, ఆ మహనీయుల ఆశయాలు, ఆదర్శాల సాధన కోసం అందరం కలిసి కృషిచేద్దామని పిలుపునిచ్చారు.




స్వాతంత్ర్య సమరయోధుడిని సన్మానిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, లబ్ధిదారుడికి వ్యవసాయ పరికరం అందజేస్తున్న మంత్రి

● గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం...

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలువేస్తున్నదని చెప్పారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1,79,581 కుటుంబాలకుగాను 1,76,083 కుటుంబాలకు 48 కోట్లతో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో, దేశంలో 20వ స్థానంలో నిలిచిందని చెప్పారు. ఇది జిల్లా ప్రజలందరికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో మిగిలిన రెండు శాతం కుటుంబాలు కూడా గాంధీ జయంతి నాటికి మరుగుదొడ్లు నిర్మించుకొని సంపూర్ణ పారిశుధ్య జిల్లాగా మార్చాలన్నారు.

● ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలి..

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరిత హారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, మూడవ విడత కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ కరీంనగర్ జిల్లాలో ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు కనీసం పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ప్రజలంతా హరితహారం కార్యక్రమంలో భాగస్వాములై విరివిగా మొక్కలునాటి విజయవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ సంవత్సరం కోటి 10 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించి ఇప్పటి వరకు 35 లక్షలకుపైగా మొక్కలు నాటామన్నారు. వర్షాకాలంలోపు లక్ష్యం మేరకు మొక్కలునాటి సంరక్షణ చర్యలను చేపడుతామని పేర్కొన్నారు.

● సాగు, తాగునీటికి ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం సాగు, తాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథుడిలా రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో గోదావరిలో వృథాగా పోతున్న జలాలను మళ్లించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కంకణం కట్టుకున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించేందుకు వెయ్యి కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ముఖ్యమంత్రి పోచంపాడు వద్ద శంకుస్థాపన చేశారని చెప్పారు. ఈ పథకంతో ఉత్తర తెలంగాణలోని అన్ని జిల్లాలు సస్యశ్యామలమవుతాయని అన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టులో ఈ సంవత్సరం 10 టీఎంసీల నీటిని నిల్వ చేసుకున్నామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో 1,02,696 వ్యవసాయ పంపుసెట్లకు జూలై 18 నుంచి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 91 కోట్ల 66 లక్షల సబ్సిడీ భారాన్ని భరిస్తుందని తెలిపారు. వ్యవసాయ బావులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు ఐదు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని, మిగిలినవి కూడా త్వరలోనే మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో లో వోల్టేజీ నివారణకు 610 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని, విద్యుత్ పంపిణీ లైన్లను బలోపేతం చేసేందుకు కొత్తగా 41.2 కిలోమీటర్లు 33 కేవీ లైన్లు, 80.27 కిలోమీటర్లు 11 కేవీ లైన్లు, 5 కిలోమీటర్లు 6.3 కేవీ లైన్లు, 130.50 కిలోమీటర్లు ఎల్‌టీ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని నివాస గృహాలపై ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్లను 33 కోట్ల 50 లక్షల రూపాయలను వెచ్చించి తొలగిస్తున్నామన్నారు. కరీంనగర్ ఆధునీకరణలో భాగంగా 28 కోట్ల 50 లక్షలతో 580 విద్యుత్ టవర్లను ఏర్పాటు చేశామన్నారు.

● డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పూర్తి

మిషన్ భగీరథ పథకాన్ని జిల్లాలో డిసెంబర్‌లోగా పూర్తి చేసి అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇస్తామని ప్రకటించారు. జిల్లాలో ఈ పథకానికి 1,492 కోట్ల రూపాయలు మంజూరుకాగా రెండు సెగ్మెంట్లలో పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని చెప్పారు. మిషన్ కాకతీయ పథకం కింద మొదటి దశలో 88 కోట్లతో 223 చెరువుల పనులు మంజూరు చేసి, 215 చెరువుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. రెండో దశలో 122 కోట్ల 54 లక్షలతో 290 చెరువుల పనులను మంజూరీ చేయగా అందులో 153 చెరువుల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. మూడో దశలో ఈ సంవత్సరం 70 కోట్ల 61 లక్షలతో 299 చెరువుల పనులను మంజూరు చేయగా అన్ని పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 45.43 కోట్లతో 11 చెక్ డ్యాంలు, కరీంనగర్ నియోజకవర్గంలో ఒక చెక్‌డ్యాం మంజూరు చేయగా పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు.

● ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య

ఈ సంవత్సరం జిల్లాలో ఆరు మైనార్టీ, ఐదు బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామని మంత్రి ఈటల తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు 50 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.

● పేదల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం

ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో అభివృద్ధి చేసి పేద రోగులకు ఉత్తమ వైద్య సేవలందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో 20 కోట్లతో నిర్మించిన 150 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఇటీవల ప్రారంభించి 24 గంటల వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు. హుజూరాబాద్‌లో 10 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, జమ్మికుంటలో 5 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని, 10 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి మరమ్మతులు చేయించామని చెప్పారు. జూన్ 2 నుంచి బాలింతలకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 768 మందికి ఈ పథకం కింద కేసీఆర్ కిట్లను అందజేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు ఆడపిల్ల తల్లులకు 13 వేలు, మగ బిడ్డ తల్లులకు 12 వేల చొప్పున నేరుగా వారి ఖాతాల్లో నగదును జమ చేస్తున్నామని చెప్పారు.

● జిల్లాకు 5,284 డబుల్ బెడ్‌రూం ఇళ్లు

ప్రభుత్వం ఈ పథకం కింద జిల్లాకు 5284 డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయగా 279 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన 3,625 ఇళ్ల అగ్రిమెంట్ దశలో ఉన్నాయని, 1,312 ఇళ్లు టెండర్ దశలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరులో 247 రెండు పడకగదుల ఇళ్లను మంజూరీ చేయగా 200 ఇళ్ల నిర్మాణాలు పూర్తికాగా మిగిలిన ఇళ్లు ప్రగతిలో ఉన్నాయని మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు.

● బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు

ఆడపిల్లల వివాహాలకు పేద ప్రజలు అప్పులపాలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టగా ఈ పథకం కింద లబ్ధిదారులకు 75,116 రూపాయల ఆర్థిక సహాయాన్ని పెళ్లి రోజునే ఆర్డీవోల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,55,048 కుటుంబాలకు ఆహార భద్రత కార్డులను, 15,993 కుటుంబాలకు అంత్యోదయ ఆహార భద్రత కార్డులను మంజూరు చేసి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. గొల్ల, కురుమలకు 75 శాతం సబ్సిడీతో గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకం కింద జిల్లాలో 2,347 యూనిట్ల పంపిణీ లక్ష్యంకాగా ఇంత వరకు 1,323 యూనిట్లను 14 కోట్ల 69 లక్షలతో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 1,15,160 మందికి ఆసరా పింఛన్లను మంజూరు చేశామన్నారు. ఇందులో 47,819 వృద్ధాప్య, 31,094 వితంతు, 18,835 వికలాంగుల, 3,503 గీత కార్మికుల 2,607 చేనేత కార్మికుల పింఛన్లు ఉన్నాయని చెప్పారు. 8,429 మంది బీడీ కార్మికులకు, 2,873 మంది ఒంటరి మహిళలకు ప్రతినెల వెయ్యి రూపాయల పింఛన్‌ను అందిస్తున్నామని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద గత సంవత్సరం 50 కోట్ల 59 లక్షల ఖర్చు చేసి ఈ పథకం కింద పని కావాలని అడిగిన కూలీలందరికి పని కల్పించడం జరిగిందన్నారు. స్వశక్తి సంఘాలకు 2017-18 సంవత్సరంలో 246 కోట్ల బ్యాంకు రుణాలను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించి 50 కోట్ల రుణాలను ఇప్పించామన్నారు. స్త్రీనిధి బ్యాంకు ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 80 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యంగా ఎంచుకొని ఇప్పటివరకు 19 కోట్ల రుణాలను అందజేయడం జరిగిందన్నారు.

● రహదారుల అభివృద్ధికి రూ. 218 కోట్లు

జిల్లాలో సింగిల్ లైన్ రోడ్లను డబుల్ రోడ్లుగా, డబుల్ రోడ్లుగా ఫోర్‌లైన్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు, లింకు రోడ్ల నిర్మాణాలు, రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం 218 కోట్ల రూపాయలను మంజూరు చేయగా పనులు ప్రగతిలో ఉన్నాయని మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 14.2 కిలోమీటర్ల ఆర్‌అండ్‌బి రహదారుల అభివృద్ధికి 73 కోట్ల 38 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా జిల్లాలో 643 రోడ్ల పనులు, కొత్త తారు రోడ్ల నిర్మాణం, తారు రోడ్ల మరమ్మత్తులు, కంకర, మట్టి రోడ్ల నిర్మాణాలకు 4 కోట్ల 80 లక్షల నిధులను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి ఈటల తెలిపారు. జిల్లాలో 8 కోట్ల 84 లక్షల రూపాయలతో 68 గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు.

● పర్యాటక కేంద్రంగా కరీంనగర్

కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎంపికయినందుకు మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. నగరాన్ని అందమైన సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గుజరాత్‌లోని సబర్మతీ నది రివర్ ఫ్రంట్ తరహాలో ఎల్ఎండీ వద్ద మానేరు రివర్‌ఫ్రంట్‌ను ఉత్తర తెలంగాణకు మణిమకుటంగా, అత్యంత సుందరంగా నిర్మించనున్నామని మంత్రి ప్రకటించారు. ఈ రివర్ ఫ్రంట్‌లో విశాలమైన పచ్చికబయళ్లు, యోగా కేంద్రాలు, స్పోర్ట్స్, బోటింగ్ నదికి అభిముఖంగా, స్వర్గధామంగా ఉండే నివాస గృహాలను నిర్మిస్తామని, మానేరు డ్యాంను సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఉజ్వల పార్కు వద్ద పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హరితహోటల్‌ను నిర్మిస్తామని, వీటితో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల రాక పెరుగుతుందని మంత్రి ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి, డయల్ యువర్ కలెక్టర్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేందుకు కృషి చేస్తున్నామని, జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో నిరంతరం నిమగ్నమై సేవలందిస్తున్నారని పోలీస్ కమిషనర్‌తోపాటు పోలీసులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, వొడితెల సతీశ్ కుమార్, బొడిగె శోభ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మేయర్ రవీందర్ సింగ్, పోలీస్ కమిషనర్ కమలాసన్ రెడ్డి, జేసీ బద్రి శ్రీనివాస్, డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కార్పొరేషన్ కమిషనర్ కె శశాంక, ఎంపీపీ వాసాల రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డితోపాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

రైతులు క్షేమంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయమని, అందుకే దేశంలో ఎక్కడాలేనివిధంగా రైతులకు వచ్చే సంవత్సరం నుంచి ఎకరానికి 8 వేల రూపాయల చొప్పున పెట్టుబడిగా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుందని మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 89,729 హెక్టార్లలో రైతులు వివిధ పంటలను సాగు చేస్తున్నారని, 70లక్షల సబ్సిడీతో 7,963 క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేశామన్నారు. ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, జిల్లాలో ప్రస్తుతం 22,816 మెట్రిక్ టన్నుల యూరియా, 4,128 మెట్రిక్ టన్నుల డీఏపీ, 30,886 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 2,174 మెట్రిక్ టన్నుల పొటాష్ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. 2017-18 ఖరీఫ్ సీజన్‌కు 763.67 కోట్ల పంట రుణాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకొని ఇప్పటి వరకు 290.31 కోట్ల రుణాలను 47,259 మంది రైతులకు అందించామని మంత్రి ఈటల తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేసేందుకు ప్రభుత్వం 7 కోట్ల 55 లక్షల రూపాయలను మం జూరు చేసిందన్నారు. టార్పాలిన్‌ల పంపిణీ కోసం జిల్లాకు 1.40 కోట్లు మంజూరు కాగా వాటిని రైతులకు పంపిణీ చేశామన్నారు. నాలుగో విడత రుణమాఫీ పథకం కింద 83,850 మంది రైతులకు 83 కోట్ల 29 లక్షల రూపాయలను విడుదల చేయగా వాటిని రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని, గత రబీలో 164 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 350.40 కోట్ల విలువగల వరిధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,846 హెక్టార్లలో 13.21 కోట్ల రూపాయలతో సంబంధిత రైతుల పొలాల్లో బిందు, తుంపర్ల పరికరాలను అమర్చుతామన్నారు. రాష్ట్రీయ ఉద్యానమిషన్ పథకం ద్వారా జిల్లాలో 102 హెక్టార్లలో కోటి రూపాయలతో పండ్ల తోటలు, 100 హెక్టార్లలో మల్బరీ తోటలు పెంచుతున్నామని తెలిపారు.

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గంగాధర: గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మరణించాడని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి నడిచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని ఎస్సై తెలిపారు. మరణించిన వ్యక్తి గడ్డం పెంచుకుని బక్కగా ఉన్నట్టు ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని జగిత్యాల మార్చిలో భద్రపరిచినట్టు, మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు గంగాధర ఠాణాలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిటౌన్: మంథని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని బంధంపల్లికి చెందిన చొప్పరి రమేష్ (30) కుటుంబకలహాలతో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్పీ దివాకర్‌రావు తెలిపారు. భార్య రజిత ఉపాధిహామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తుంది. రమేష్ కొంత కాలం కూలి నాలి పని చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు దివాకర్‌రావు తెలిపారు.

వెలిచాల వద్ద రోడ్డు ప్రమాదం

● ఒకరి మృతి ● మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

రామడుగు: రామడుగు మండలం వెలిచాల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొదుంపల్లి చంద్రయ్య దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ నరేష్‌రెడ్డి కథనం ప్రకారం రామడుగు వెలిచాల గ్రామానికి చెందినమొదుంపల్లి చంద్రయ్య (52), మోదంపల్లి శంకర్ (35) కరీంనగర్‌లో కూలీ పనులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్ (కోత్తబండి)పై వస్తున్నారు. కరీంనగర్‌కు చెందిన కోల మహేష్ (30) కారు (నెం ఏపీ 36 డీవీ, 0912)తో వెలిచాలనుంచి కరీంనగర్ వెళ్తూ గ్రామ శివారులో బైక్‌ను, రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్న వెలిచాలకు చెందిన ఉప్పు సుధాకర్ (35)ను ఢీ కొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శంకర్, చంద్రయ్యతోపాటు ఉప్పు సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చంద్రయ్య మృతి చెందాడు. మృతుడి భార్య భూదమ్మ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి

● విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. మంగళవారం పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఎదుట శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో కామెంటర్‌గా వ్యవహరిస్తున్న పట్టణానికి చెందిన ఆరుముళ్ల శ్రీనివాస్ (35)కు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

దాబా, బెల్టుషాపులపై పోలీసుల దాడులు

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లిలో రాజీవ్‌రహదారి పక్కనే వున్న దాబాలో అక్రమంగా మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తుండటంతో మంగళవారం పోలీసులు దాడులు చేశారు. దాబాలో మద్యం నిల్వలు దొరికాయి. మద్యం తాగుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాట్నపల్లి గ్రామంలో ఒక బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇంటిలో కూడా పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముత్తారం సర్పంచ్‌పై ఎలుగుబంట్ల దాడి

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామ సర్పంచ్ పంజాల రాజయ్యగౌడ్‌పై మంగళవారం రాత్రి ఏడు గంటలకు రెండు ఎలుగుబంట్లు దాడికి యత్నించాయి. రాజయ్యగౌడ్ ముత్తారం గ్రామం నుంచి కేశవపట్నంకు ద్విచక్రవాహనంపై వస్తుండగా మక్తా గ్రామ సమీపంలోని రెండు గుట్టల మధ్యలో ఈ ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాజయ్య ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆకస్మాతుగా ఎలుగుబంట్లు తారసపడి దాడికి యత్నించాయి. దీంతో సర్పంచ్ కంగుతిని ద్విచక్రవాహనాన్ని నెమ్మది చేస్తూ కేకలు వేశాడు. దీంతో ఎలుగుబంట్లు సమీపంలోని గుట్టలోకి పారిపోయాయి. సర్పంచ్ రాజయ్య ఎలుగుబంట్ల ప్రమాదం నుంచి తప్పించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

జగిత్యాల జిల్లాలో మంగళవారం విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి చెందారు.. పొలానికి కరెంటు పెటట్టడానికి వెళ్లి ఒకరు మృతి చెందగా, పొలం దున్నుతుండగా వైరు పడి మరొకరు బలయ్యారు..


విద్యుదాఘాతంతో మృతిచెందిన గంగమల్లయ్య, దేవయ్య

కోరుట్లరూరల్: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గనవేని గంగమల్లయ్య (60) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గంగమల్లయ్య తనకున్న రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు వేశాడు.

మంగళవారం ఉదయం పంటకు నీరు పెట్టి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. విద్యుత్ మోటార్ వద్ద మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మధ్యాహ్నం అవుతున్నా గంగమల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లిచూసేసరికి మృతి చెంది ఉన్నాడు. భార్య భూమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కృష్ణకుమార్ తెలిపారు.

● శనివారంపేటలో...

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శనివారంపేటకు చెందిన గాజుల దేవయ్య (58) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు దేవయ్య పొలంలో ట్రాక్టర్‌తో దున్నిస్తుతుండగా కరెంట్ స్తంభం నుంచి మోటార్ వరకు అమర్చి ఉన్న సర్వీస్ వైర్ తెగిపోయి పొలంలో పడిపోయింది. ఆ వైరును దేవయ్య కర్రతో తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

తమ్ముడిని హత్య చేసిన యువకుడి అరెస్టు


సంజీవ్ అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జమ్మికుంట: సొంత తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన అన్నను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జమ్మికుంట పరిధిలోని హనుమండ్లపల్లికి చెందిన మాడిశెట్టి భిక్షపతి-భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు సంజీవ్, మధు ఉన్నారు. తల్లి ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి భిక్షపతి ఎఫ్‌సీఐలో హమాలీగా పని చేస్తుంటాడు. పెద్ద కొడుకు సంజీవ్ తండ్రి చేసే పనిలో ఆసరాగా నిలుస్తాడు. చిన్న కొడుకు మధు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. నిత్యం డబ్బుల కోసం తండ్రి, అన్నను వేధింపులకు గురి చేసేవాడు. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి తమ్ముడు మధు డబ్బులు కావాలంటూ అన్న సంజీవ్‌పై చేయి చేసుకున్నాడు. బయటికి వెళ్లిన సంజీవ్ తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నాడు. మధుపై గొడ్డలితో దాడి చేసేందుకు యత్నించగా, సంజీవ్ అతన్ని తోసేసి అదే గొడ్డలితో దాడి చేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం అయి మధు అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

తంగళ్లపల్లి ఎస్ఐని మందలించిన మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ఏస్ఐ వెంకటకృష్ణని మంత్రి కేటీఆర్ మందలించారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు మంగళవారం మంత్రి కేటీఆర్ రాగా స్థానిక యువకులు ఏస్ఐ దురుసు ప్రవర్తన గురించి పిర్యాదు చేశారు. దీంతో మంత్రి అక్కడే ఉన్న ఏస్ఐని పద్ధతి మార్చుకోవాలని మందలించారు. కష్టం చేసుకునే పేద వారిపై జరిమానాలు విధించేటప్పుడు స్థితి గతులను చూడాలని సూచించారు. నియోజక వర్గ ప్రజలు ఏళ్లుగా కష్టాలను ఎదుర్కొని ఇప్పుడుప్పుడే వెలుగులు నింపుకుంటున్న క్రమంలో పోలీస్ చర్యలతో విఘాతం తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన యువకుడు, కరీంనగర్ సమీపంలోని ఒక గ్రామానికి చెందిన యువతీ కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్నారు. ఇద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి రెండు రోజుల క్రితం తమతమ ఇళ్లనుంచి వెళ్లిపోయారు. పెద్దలు ఏమైనా చేస్తారనే భయంతో ఈ ప్రేమజంట మంగళవారం రాత్రి సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న యువతీ, యువకుల బంధువులు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఇరువర్గాలకు చెందిన పెద్దమనుషులు పోలీస్‌లు ప్రేమజంటతో సంప్రదింపులు జరుపుతున్నారు. పోలీసులు ఆ జంటకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రావుకు చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. తన ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దహనం అయ్యిందని పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్న పోలీసు అధికారులు


ముఖ్యమంత్రి నుంచి పతకాలు అందుకుంటున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌గౌడ్, ఫైర్ ఆఫీసర్ మల్లయ్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్ రూరల్ ఏసీపీ పుష్ప తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్‌గౌడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందుకున్నారు. సమర్థవంతమైన సేవలందించినందుకు గాను రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్ గౌడ్ ఈ మెడల్స్‌కు ఎంపికయ్యారు. 2009లో డీఎస్పీగా పదోన్నతి పొందిన తిరుపతి పోలీసు శాఖకు అందించిన సమర్థవంతమైనసేవలకుగాను ఇప్పటి వరకు 25 ప్రశంసా పత్రాలు, 140 జీఎస్‌సీలు, నగదు రివార్డులు 80, మూడు కమెండేషన్లు, 1998లో సేవా పతకం, 2001లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2004లో గ్యాలంటరీ అవార్డు, 2013లో ఉత్తమ సేవా పతకం, 2015లో యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను అందుకున్నారు. 2012 నుంచి ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి సుదర్శన్‌గౌడ్ విధినిర్వహణలో సమర్థవంతమైన సేవలకుగాను 1997లో సేవా పథకం, 2009లో ఉత్తమ సేవా పతకం, 2016లో ఇండియన్ పోలీస్ మెడల్, 2016లో ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం, ఐదు లక్షల నగదు రివార్డు, 25 కమెండేషన్లు, 60 నగదు రివార్డులు, 50 జీఎస్‌సీలు, 10 ప్రశంసా పత్రాలను అందుకున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోలీసు మెడల్స్‌ను అందుకున్న ఈ ఇద్దరి అధికారులను పలువురు అభినందించారు.

● ఫైర్ ఆఫీసర్‌కు ఫైర్ సర్వీస్ మెడల్

కరీంనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి మల్లయ్య మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను అందుకున్నారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య 1987లో అగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా చేరారు. అనంతరం 1990లో పదోన్నతి పొందారు. ఆయన 2012 నుంచి కరీంనగర్ ఫైర్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నియంత్రణ, ఆస్తులు, ప్రాణాల పరిరక్షణకు పాటు పడినందుకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనకు ఈ ప్రతిష్టాత్మక ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను 2015లో ప్రకటించారు. ఈ మెడల్‌ను మంగళవారం సీఎం కేసీఆర్ ఫైర్ ఆఫీసర్ మల్లయ్యకు అందజేశారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్ పొందడంపై అగ్నిమాపక అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం



బోనాలతో విన్యాసం చేస్తున్న భక్తులు



కోడెమొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాసం సందర్భంగా నాలుగు రోజులుగా వరుస సెలవులు కలిసిరావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వేములవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు, కుంకుమ పూజ, శ్రీస్వామివారి కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. ఫలితంగా అభిషేకం, అన్నపూజలను సోమేశ్వరాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, హరికిషన్, సూపరింటెండెంట్లు నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, రామయ్య శర్మ, విద్యాసాగర్, పీఆర్వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించే భక్తులతో క్రిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు.

'నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేయాలి'

కలెక్టరేట్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను ఆర్‌టీఓ అధికారులు సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని లెనిన్, సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సోమవారం ప్రైవేటు స్కూల్‌లో చదువకుంటున్న విద్యాహసిని అదే పాఠశాల బస్సు కింద పడి మృతిచెందిందని, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్, ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆర్‌టీఓ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడుస్తున్నా పట్టించుకోకుండా ఉండటం ద్వారానే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఆర్‌టీఏ అధికారులు చూసి చూడనట్లు పోవడం ద్వారా ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే ఆర్‌టీఏ అధికారులు ఫిట్‌నెస్‌లేని, క్లీనర్‌లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 10 లక్షలు పాఠశాల యాజ మాన్యం చెల్లించాలని డ్రైవర్‌పై క్రిమినల్ కేసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపెల్లి దిలీప్, కల్వల శ్రీనివాస్, బుద్ధిమాని రాజశేఖర్, రమేష్, రాకేష్, పల్లె శ్యాం, శ్రీకాంత్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లల జననం

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చిన అరుదైన సంఘటన మంగళవారం మెట్‌పల్లిలో జరిగింది. మెదక్ జిల్లా మాసంపల్లి గ్రామానికి చెందిన సిల్వేరి శోభ - సాయిలు కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నివాసముంటోంది. గర్భిణి అయిన సిల్వేరి శోభకు ఉదయం వేళలో పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చారు. ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అమరేశ్వర్ నేతృత్వంలో వైద్యులు పెంచలయ్య, మాధవి, సునీతలు వైద్యం అందించారు.



ఒకే ప్రసవంలో జన్మనించిన శిశువులు

శోభ ఒకే ప్రసవంలో ముగ్గురు పండంటి ఆడపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు. పుట్టిన ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు కిలోన్నర బరువు ఉండి ఆరోగ్యకరంగా ఉన్నారని వైద్యులు అంటున్నారు. కాగా శోభకు ఇది రెండో కాన్పు. గత కాన్పులో ఓ మగ శిశువు జన్మించాడు. ప్రస్తుతం రెండో కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముగ్గురు ఆడపిల్లలకు జన్మనివ్వడం సంతోషకరంగా ఉందని సిల్వేరి శోభ - సాయిలు దంపతులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన పక్షం రోజుల్లో 70 కాన్పులు అయ్యాయని, స్వాతంత్ర్య దినోత్సవం రోజున తొమ్మిది కాన్పులు జరిపామని ఆసుపత్రి సూపరింటెంట్ అమరేశ్వర్, వైద్యులు పెంచలయ్య, మాధవి, సునితలు తెలిపారు.

కాంగ్రెస్ సామూహిక నిరసన దీక్ష వాయిదా

కరీంనగర్ టౌన్: జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్లలో చేపట్టనున్న సామూహిక నిరసన దీక్షను వాయిదా వేసినట్లు డీసీసీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న మెగా టెక్స్‌టైల్ పార్క్ కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసినందున తిరిగి సిరిసిల్లలో యధావిధిగా ప్రభుత్వం మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తుందని ఆశిస్తూ ఈ దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పార్టీశ్రేణులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం వేలాది భక్తజనంతో కిక్కిరిసింది. శ్రావణమాసం చివరి మంగళవారం, వరుస సెలవుల నేపథ్యంలో అంజన్న క్షేత్రం రద్దీగా మారింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే శ్రీస్వామివారి దర్శనానికి బారులు తీరారు. శ్రీస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, మంగళవారం సుమారు 30వేల వరకు భక్తులు అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. వందలాది వాహనాలతో కొండపైన గల వై జంక్షన్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన వాహన పూజలు 10:30 వరకు ప్రారంభించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు లడ్డూల కౌంటర్ ఏర్పాటు చేయకపోవడం, తాగునీరు లేక భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రముఖుల దర్శనాలను నియంత్రించారు. ఈవో అమరేందర్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సునీల్ పర్యవేక్షించారు.



ఆలయం ఎదుట ఉన్న భక్తులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల అంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రూ. 31.38 కోట్ల ఆస్తుల పంపిణీ

కరీంనగర్ టౌన్: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా మంజూరైన 31.38 కోట్ల రూపాయల విలువచేసే సంక్షేమ పథకాల యూనిట్లను 1,375 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ఆర్థిక పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుదన్నారు.

వివిధ కుల వృత్తుల వారిని ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో అగ్రగామిగా నిలుపుటకు ప్రభుత్వం అనేక వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. .

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

కరీంనగర్ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవంల్లో భాగంగా మంగళవారం పోలీసు కవాతు మైదానంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. పశుసంవర్ధక శాఖ శకటానికి ప్రథమ బహుమతి, మున్సిపల్ కార్పొరేషన్‌వారి స్మార్ట్ గ్రీన్, క్లీన్ కరీంనగర్ శకటానికి ద్వితీయ బహుమతి, వ్యవసాయశాఖ శకటానికి తృతీయ బహుమతి, జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ శకటానికి ప్రోత్సాహక బహుమతి లభించాయి.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కరీంనగర్ కల్చరల్: స్వాంత్ర్య దినోత్సవాల్లో భాగంగా పోలీసు కవాతు మైదానంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులను రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, వొడితెల సతీష్‌కుమార్, బొడిగె శోభ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, మేయర్ రవీందర్‌సింగ్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీ కమలాసన్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల నృత్యానికి ప్రథమ బహుమతి, అల్ఫోర్స్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి, కరీంనగర్ కేజీబీవీ విద్యార్థులకు తృతీయ బహుమతి, ఎలగందుల, కొత్తపల్లి మాడల్ స్కూల్ విద్యార్థులకు, సాయిఅలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ హైదరాబాద్ చిన్నారులు యశస్వి, తపస్విలకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎట్ హోమ్ వేడుకలు


సినీ గీతం ఆలపిస్తున్న శశాంక

కరీంనగర్ కల్చరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆనవాయితీ ప్రకారం మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎట్ హోమ్ వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ నాయకులకు, అధికారులకు తేనీటి విందు ఇచ్చారు. కెబి శర్మ బృందం సంగీత విభావరి, పోలీసు కళాకారుల పాటలు, మ్యాజిక్ షో, కలెక్టరేట్ ఎవో దిండిగాల రవీందర్ కరీంనగర్ జిల్లాపై రాసి పాడిన పాట ఎంతగానో అలరించాయి. కాగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శశాంక జాబిల్లి కోసం... ఆకాశ మల్లే అంటూ ఆలపించిన సినీ గీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అనంతరం కళాకారులను కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీ కమలాసన్‌రెడ్డి, కమిషనర్ శశాంక, జేసీ బద్రి శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసాల రమేష్, జీఎస్ ఆనంద్, టీఎన్జీవో నాయకులు, సమాచార శాఖ డీడీ వెంకటేశ్వర్‌రావు, డివిజనల్ పీఆర్ఓ కనకయ్య, అధికారులు, పాల్గొన్నారు.

గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ఎంపీ కవిత, తదితరులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

మేరా భారత్ మహాన్


అల్ఫోర్స్ విద్యార్థుల నృత్యాలు


బ్లూబెల్స్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు


ఎలగందుల, కొత్తపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు




హాజరైన నాయకులు, అధికారులు


అల్ఫోర్స్ విద్యార్థుల నృత్యాలు




జెండాను ఆవిష్కరిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

జిల్లాలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగాయి..కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అలాగే ప్రతీ గ్రామం, మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలల్లో, కార్యాలయాల్లో..సంఘ భవనాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.


లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఆటోలో నాయకుల చక్కర్లు


జడ్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ తుల ఉమ,జడ్పీటీసీలు, ఉద్యోగులు


మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మేయర్ రవీందర్‌సింగ్




ఉపాధిహామీ పథకం శకటం



స్మార్ట్ సిటీ శకటం


టీఆర్ఎస్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల,మంత్రి ఈటల, కార్యకర్తలు




బతుకమ్మలతో కేజీబీవీ చిన్నారులు


అల్గునూర్ సెంటర్ ఎక్సలెన్స్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు


స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం






సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు







భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గరుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?


రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : వదువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FORUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

KK Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

KK Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX KVK LB NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి
సాయిపూజ - సూరారం
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

ఆంధ్రజ్యోతి

16

కరీంనగర్

బుధవారం 16 ఆగస్టు 2017

కరీంనగర్, కరీంనగర్ రూరల్-1, రూరల్-2

ప్రమాదవశాత్తు మానేరు జలాశయంలో పడి జెన్‌కో డీఈ మృతి

కరీంనగర్ క్రైం: ఉదయం నడకకు వెళ్లి చేతులు శుభ్ర పర్చుకోవడానికి మానేరు జలాశయంలోకి దిగిన జెన్‌కో డీఈ నూజెట్టి వేణుగోపాల్(40) ప్రమాదవశాత్తు జారి మృతిచెందాడు. కొత్తపల్లి ఎస్‌ఐ రమేశ్ తెలిపిన ప్రకారం..

కరీంనగర్ కాపువాడకు చెందిన నూజెట్టి వేణుగోపాల్ ఖమ్మం జిల్లా పాల్వంచలో టీఎస్‌జెన్‌కోలో డీఈగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం సెలవుపై కరీంనగర్‌లోనే ఉంటున్నాడు. అతను మంగళవారం ఉదయం నడక కోసం మానేరు నదికి వెళ్లాడు. చేతులు శుభ్రపర్చుకోవడానికి జలాశయంలోకి దిగగా కాలుజారి నీటిలో పడిపోయి మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు

కరీంనగర్ టౌన్:: జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అధికారులు, ఉద్యోగులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

జడ్పీ కార్యాలయంలో...

జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, జడ్పీటీసీ సభ్యులు, సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, కరీంనగర్ క్లబ్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ జెండావిష్కరణ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో అయేషా మస్రత్ ఖానం, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయాధికారి శ్రీధర్, సమాచారశాఖ జేడీ వెంకటేశ్వర్‌రావు, ట్రెజరీ ఉపసంచాలకుడు శ్రీనివాస్, బీసీ సంక్షేమాధికారి సరోజన, డీసీవో ఇంద్రసేనారెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో...

నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.శశాంక, అడిషనల్ కమిషనర్ ఎం.వెంకటేశం, కౌన్సెల్ సెక్రటరీ గౌతమ్‌రెడ్డి, ఏసీపీ రవీందర్‌తోపాటు పలువురు అధికారులు, కార్పొరేటర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో...

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డీడీ పద్మావతి, పలువురు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, అడ్తీదారులు పాల్గొన్నారు.

కేడీసీసీబీలో...

ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో బ్యాంకు ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వుచ్చిడి మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బ్యాంకు సమావేశ మందిరంలో సంకల్పసిద్ధి బ్యాంకు ఉద్యోగులచే నవభారత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో ఎన్.సత్యనారాయణరావు, డీజీఎం ఎం.రవీందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో...

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్, పర్సన్ ఇన్‌చార్జి బద్రి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఏవీఎస్ రాజు, సిబ్బంది కె.రవీందర్‌రెడ్డి, ఎ.నాంపల్లి, కె.మల్లయ్య, జి.సరిత, జె.గౌతమి, ఎండి.గఫార్, ఎం.తిరుపతి, ఎ.సంపత్, డి.సుమన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకులో...

ది కరీంనగర్ అర్బన్ సహకార బ్యాంకులో ప్రత్యేకాధికారి, జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో మధుసూధన్‌రెడ్డి, పలువురు అధికారులు, ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పత్తి, వరి తెగుళ్లపై
పొలాస విద్యార్థుల సూచనలు

కొత్తపల్లి: వ్యవసాయ కళాశాల పొలాస విద్యార్థులు రైతులకు పత్తి, వరి తెగుళ్లకు సంబంధించిన పలు సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి పత్తి, వరి పంటలో వచ్చే తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు.



రైతులకు సూచనలు చేస్తున్న పొలాస విద్యార్థినిలు

ఈ కార్యక్రమంలో టి శ్రీలత, ప్రణవి, ప్రనూష, శ్రీనీక, అనూష, స్వప్న, రైతులు నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

కొత్తపల్లి: మండలంలో అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాసాల రమేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రాజ్, ఈవోపీఆర్‌డీ దేవకీదేవి, పీఆర్‌ఏఈ జగదీష్ బాబు, ఆర్‌డబ్ల్యుఎస్‌ఎఈ మల్లేశం, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ఏపీఓ శోభ తదితరులు పాల్గొన్నారు. రేకుర్తి గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ధర్మపురి నియోజక వర్గ ఇన్‌చార్జి ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గొల్లె శంకర్, తెలుగు యువత కార్యదర్శి కత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపెల్లి గ్రామంలో బాపూజి యూత్ క్లబ్ అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణగౌడ్ జెండాను ఆవిష్కరించారు. బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్ రాకొండ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పొన్నం సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ ఎర్రం కనకారెడి తదితరులు పాల్గొన్నారు. కొత్తపెల్లి గ్రామంలో కెంచె శేఖర్ ఆధ్వర్యంలో యువకులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్ముల విగ్రహాలకు పూల



మల్కాపూర్‌లో బహుమతులు అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

మాలలు వేసి నివాళులర్పించారు. సీతారాంపూర్‌లో సర్పంచ్ జంగిసాగర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆసిఫ్‌నగర్ గ్రామ పంచాయతీలో దావ వాణి కమలమనోహర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన నల్లాలను ప్రారంభించారు. జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘంలో అధ్యక్షుడు తమ్మడబోయిన ఓదెలు యాదవ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. రేకుర్తి గ్రామంలో ప్యారడైజ్ స్కూల్‌లో చైర్మన్ ఫాతిమారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఎలగందుల గ్రామంలో సర్పంచ్ ఎద్దంటి ప్రకాష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



రేకుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ నందెల్లి పద్మప్రకాష్

స్వీట్లను పంపిణీ చేశారు. మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వం జిల్లా పరిషత్ స్కూల్‌లో సర్పంచ్ కాసారపు శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చొక్కారెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. పద్మనగర్ గ్రామంలోని పారమిత ఎక్స్‌ప్లోరిక, ఐరిస్ పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. చైర్మన్ ఇ ప్రసాదర్ రావు విద్యార్థులతో కవాతుతో వచ్చి పతాక ఆవిష్కరణ చేశారు. పద్మనగర్‌లో సర్పంచ్ గడ్డం అంజలి, కమాన్‌పూర్‌లో ఆరె అనిల్ కుమార్, నాగుల మల్యాలలో కొమ్ము హేమలత రవికిరణ్, బద్దిపెల్లిలో ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు.

సీఎం కలను సాకారం చేస్తాం..

రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ టౌన్: తెలంగాణ ఉద్యమానికి అండగా నిలుస్తున్న కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని, కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గొప్ప నగరంగా తీర్చిదిద్దడం ద్వారా సీఎం కలను సాకారం చేస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. 34వ డివిజన్ పరిధిలోని సప్తగిరికాలనీ టెలిఫోన్ క్వార్టర్స్ సమీపంలో 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టనున్న డ్రైనేజీ, మంచినీటి పైపులైను, రోడ్డు పనులను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 504 కోట్ల రూపాయలతో మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. నగరంలో 230 కోట్లతో సుందరీకరణ, అభివృద్ధి పనులను చేపడుతున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. మిషన్ భగీరథ పథ కం కింద 105 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇస్తామని మంత్రి ఈటల తెలిపారు. 25 కోట్ల రూపాయలతో యూజీడీ పనులుపూర్తి చేస్తామని అన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

29 కోట్ల రూపాయలతో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్లను తొలగించినట్లు చెప్పారు. 70 కోట్ల రూపాయలతో ఎలగందుల పాత రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని అన్నారు. ఈ పనులన్నింటిని రాబోయే ఏడాదిలో పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శశాంక, కార్పొరేటర్లు వై.సునీల్‌రావు, ఏవీ రమణ, పెంట సత్యం, డివిజన్ టీఆర్‌ఎస్ నాయకుడు దిండిగాల మహేశ్, చల్ల హరిశంకర్, కట్ల సతీష్, కర్ర సూరశేఖ ర్, జగత్‌పాల్‌రెడ్డి, బొడ్ల మోహన్, మెతుకు సత్యం, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారికి సన్మానం



సన్మానిస్తున్న కరస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి

కొత్తపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా యం త్రాంగం ప్రకటించిన అవార్డులలో అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకుడు గోళి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా ఎంపిక కావడం పట్ల మంగళవారం కళాశాల ఆవరణలో కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రారంభం అయినప్పటి నుంచి శ్రీనివాస్ విద్యార్థులతో రక్తదాన శిబిరాలు హరితహారం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశా ల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది

జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ కల్చరల్: భారత దేశ భవిష్యత్తు భావి భారత పౌరులైన విద్యార్థులపైనే ఆధారపడి ఉందని అందుకు విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాభారతిలో విద్యా శాఖ, సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలకు సీపీ కమలాసన్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శశాంకతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. చిన్నారులు అన్ని రంగాల్లో రాణిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీ కమలాసన్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శశాంక మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం చామనపల్లి, మండల ప్రజా పరిషత్ మన్నెంపల్లి జవహర్ బాలకేంద్రం, బ్లూబెల్స్, సైదాపూర్ మహాత్మాజ్యోతిఫూబాలే రెసిడెన్షియల్ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు మంత్రముగ్దుల్ని చేశాయి. వారిని అతిథులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో సాం స్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ ల క్ష్మారెడ్డి, సమాచార శాఖ డీడీ వెంకటేశ్వర్‌రావు, డివిజనల్ పీఆర్‌ఓ కనకయ్య, వ్యాఖ్యాతలు కెఎస్ అనంతాచార్య, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, శ్రీనివాస్, బాలకేంద్రం సూపరింటెండెంట్ కట్ట మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘విద్యార్థులు చదువులో రాణించాలి’

చొప్పదండి: చదువులో విద్యార్థులు రాణించాలని రిటైర్డ్ లెఫ్టినెంట్ కల్నల్ గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుమ్లాపూర్‌లో స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలో విద్యకు ఉన్న విలువ దేనికి లేదని, విద్యార్థులు బాగా చదివి ఊరికి సేవ చేయాలని సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ప్రతిఏటా ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ ఎడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ నిర్మాణానికి స్థల పరిశీలన



జీపీ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

గంగాధర: మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ (జీపీ) నిర్మాణానికి అవసరమైన స్థలంను మంగళవారం ఎంపీపీ దూలం బాలగౌడ్, సర్పంచ్ వైద రామానుజం పరిశీలించారు. మండల పరిషత్‌కు సంబంధించిన స్థలంలో జీపీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ఎంపీపీ సుముఖత వ్యక్తం చేయగా, మండల పరిషత్‌కు సంబంధించిన శిథిలమైన క్వార్టర్స్ స్థానంలో భవనం నిర్మించడానికి వీలుగా స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట నాయకులు ఆకుల మధుసూధన్, మడ్లపల్లి శ్రీనివాస్, కిషన్ ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న అధికారులు

రామడుగు: ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న తహసీల్దార్ ముబీన్ అహ్మద్‌ను మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు శాలువా, మెమోంటోలతో సన్మానించారు. కార్యక్ర మంలో చిగురుమామిడి తహసీల్దార్ సుధాకర్, డీటి రామ్‌కు మార్, ఆర్‌ఐ జమున, వీఆర్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేటలో మొక్కల పంపిణీ

రామడుగు: గోపాల్‌రావుపేటలోని ప్రగతి హైస్కూల్‌లో నేచర్ క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం రాధాకృష్ణ, ఫౌండేషన్ కోఆర్డినేటర్లు గోపికృష్ణ, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒద్యారంలో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

గంగాధర: మండలంలోని ఒద్యారం గ్రామంలో సోమవారం మతిస్థిమితంలేని వ్యక్తి మృతిచెందాడని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. కొన్ని రోజులుగా గ్రామంలోని తిరుగుతూ ఎవరైన అన్నం పెడితే తింటూ తిరిగే గుర్తు తెలియని మతిస్థిమితం లేని 46 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి అనారోగ్యంతో మృతిచెంది ఉంటా డని ఎస్సై వివరించారు. మృతుడు వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని సివిల్ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





రామడుగులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, రాగంపేటలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

చొప్పదండి: 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వీధివీధిన త్రివర్ణ పతాకాలను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు జాతీయ జెండాను ఎగురవేశారు. నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ మంగతాయారు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రాథమిక సహకార కేంద్రంలో పద్మాకర్‌రెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయంలో చేపూరి సత్యనారాయణ, టీడీపీ కార్యాలయంలో నెల్లి కనుకయ్య జెండా ఎగురవేశారు. లయన్స్‌క్లబ్, ఆటో యూనియన్లు, బ్యాంకుల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్, ప్రైవేట్ కార్యాలయాలు, వాణిజ్య సంస్థల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. భూపాలపట్నం ప్రభుత్వ పాఠశాల లో ఉత్తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. రాగంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనను నిర్వహించి ఎంఈవో రాజస్వామిని సన్మానించారు.

రామడుగులో..

రామడుగు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయగా జడ్పీటీసీ వీర్ల కవిత, ఎంపీడీవో రాధారాణిలు హాజరైనారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముబీన్ అహ్మద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ నరేష్‌రెడ్డి, ఎంఆర్‌సీలో ఎంఈవో వేణు కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో యాస్మిన్, విండో కార్యాలయంలో వైస్ చైర్మెన్ గంట్ల రవీందర్‌రెడ్డి, ఐకేపీలో ఏపీఎం భువనచంద్ర, పీహెచ్‌సీలో డాక్టర్ నవీన, పశువైద్యశాలలో డాక్టర్ సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు ఎర్రా మల్లేశం జెండాలను ఎగురవేశారు. జీపీలో ఉప సర్పంచ్ కడారి వీరయ్య, టీఆర్‌ఎస్, టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ మండల కార్యాలయాల్లో అధ్యక్షులు జూపాక కరుణాకర్, అమిరిసెట్టి సుధాకర్, ఉప్పు రాంకిషన్, పులి అంజనేయులుగౌడ్, మండల కిష్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్రహాం, గోపాల్‌రావుపేటలో మార్కెట్ చైర్మన్ పుడురి మణేమ్మ, సర్పంచ్ దాసరి సత్తమ్మ, డాక్టర్ శ్రావన్‌లు, వివిధ గ్రామాల్లో సర్పంచులు, యువజన, కులసంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

గంగాధరలో..

గంగాధర: గంగాధర చౌరస్తాలోని టీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే బొడిగె శోభ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ దూలం బాలగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై స్వరూప్ రాజ్, పీఏసీఎస్ ఎదుట సింగిల్ విండో ఛైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి, ఎస్ఆర్‌వో ఎదుట సబ్ రిజిస్ట్రార్ కిషన్ నాయక్ జెండాలను ఎగురవేశారు. ఐసీడీఎస్ ముందు సీడీపీఓ కస్తూరి, ఏఎంసీ ఎదుట ఛైర్మన్ రేండ్ల పద్మ, ట్రాన్స్‌కో ఆఫీస్ వద్ద ఏఈ విజయగోపాల్ సింగ్, ఏవో శ్వేత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రం, సివిల్ ఆసుపత్రి డాక్టర్ సుజాత, డీఈఈ శ్రీనివాసరెడ్డి, గంగాధర జీపీ ఎదుట సర్పంచ్ వైద రామానుజం త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. వీరితోపాటు గ్రామ గ్రామాన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీలు తీయగా, భరతమాత వేశ ధారణతోపాటు కోలాటం వేస్తూ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

మండల కేంద్రంలో యువకులు శాంతియుత బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి ప్రారంభించారు,, మహాత్ముడు సూచించిన శాంతియుత బాటలో యువత నడుచుకోవాలని, శాంతిమార్గం గొప్పదని, యువకులు భారత్ మాతాకీ జై అంటూ బైక్ ర్యాలీ తీస్తూ నినదించారు. ఈ బైక్ ర్యాలీ వైద భరత్ ఆధ్వర్యంలో కొనసాగగా, 150 ద్విచక్ర వాహనాలతో యువకులు ర్యాలీలో పాల్గొన్నారు.



భారతమాత వేశధారణతో గంగాధర చౌరస్తాలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

ఒక్క టీకాతో రెండు వ్యాధుల నివారణ



వాల్‌పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న నవీన

రామడుగు: పిల్లలపాలిట ప్రాణాంతంగా మారిన మిజల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు ఒక్క టీకా సరిపోతుందని రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నవీన అన్నారు. ఈనెల 17నుంచి ఐదు వారాలపాటు 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు టీకాలు వేయనున్నట్లు చెప్పారు. పీహెచ్‌సీ పరిధిలో 3945మంది, గుండిగోపాల్‌రావుపేట పీహెచ్‌సీ పరిధిలో 7153 మందిని గుర్తించామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. సమావేశంలో వైద్యుడు శ్రావన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

చొప్పదండి: గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సర్పంచ్ ఆరెల్లి శ్రీలక్ష్మి, జడ్పీటీసీ సాంబయ్యలు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంపై మరో అంతస్థు 20లక్షల జీపీ నిధులతో నిర్మించారు. స్వంత నిధులతో భవనం నిర్మించడంపై జడ్పీటీసీ సాంబయ్య తోపాటు పలువురు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీలక్ష్మి